విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492

www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ

PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక




హైదరాబాద్ | సంచిక : 1 | సంపుటి : 212 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | జనవరి 2025 | వెల : రూ 10/-



## ఇస్రో ప్రయోగాలకు వందనం

- వందో రాకెట్ ప్రయోగం విజయవంతం
- నింగిలోకి దూసుకెళ్లిన జీఎస్ఎల్వీ రాకెట్-15
- హర్షాతిరేకం వ్యక్తంచేసిన ఇస్రో ఉద్యోగులు

**తిరుపతి,**
ఇస్రో వందో ప్రయోగం విజయవంతమైంది. శ్రీహరి కోటలోని షార్ నుంచి జీఎస్ఎల్వీ రాకెట్-15 నింగిలోకి దూసుకెళ్లింది. ఈ రాకెట్ ఎన్వీఎస్-02 ఉపగ్రహాన్ని రోదసిలోకి తీసుకెళ్లింది. భారత నావిగేషన్ -మిగతా 3 లో

## మహాకుంభ మేళాలో భారీ విషాదం

### తొక్కిసలాటలో కనీసం 20మంది మృత్యువాత


- మౌని అమావాస్యతో భారీగా తరలివచ్చిన భక్తులు
- చీకట్లో ఎటు వెళ్లాల్లో తెలియక గందరగోళంతో ఘటన
- భారీ చెత్తడబ్బాలు కూడా కారణమంటున్న సాక్షులు
- తక్షణం స్పందించిన యూపి ప్రభుత్వం
- అంబులెన్సుల్లో హుటాహుటిన క్షతగాత్రుల తరలింపు

**ప్రయాగ్‌రాజ్,**
గత పక్షంరోజులుగా కోట్లాది మంది వచ్చినా..సాఫీగా సాగిన మహాకుంభమేళాలో అపశృతి చోటుచేసుకున్నది. మౌనా అమావాస్య సందర్భంగా అమృత స్నానంలో పాల్గొనేందుకు లక్షల సంఖ్యలో భక్తులు త్రివేణి -మిగతా 3 లో











## ఏపీ శకటంకి మూడో స్థానం

- మొదటి రెండు స్థానాల్లో యూపీ, త్రిపుర శకటాలు


**-న్యూఢిల్లీ**
76వ గణతంత్ర దినోత్సవ పరేడ్‌లో ఏటికొప్పాక బొమ్మలు- పర్యావరణ అనుకూల చెక్క బొమ్మలతో కూడిన ఆంధ్రప్రదేశ్ శకటం మూడో స్థానంలో నిలిచింది. మొదటి రెండు స్థానాల్లో ఉత్తరప్రదేశ్, త్రిపుర రాష్ట్రాలకు చెందిన శకటాలు నిలిచాయి. ఈ మేరకు కేంద్ర రక్షణ మంత్రి శాఖ గణతంత్ర దినోత్సవ -మిగతా 3 లో



## 31 నుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు

- తొలిరోజు ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగం
- 30న స్పీకర్ అధ్యక్షతన అఖిలపక్ష సమావేశం

**న్యూఢిల్లీ,**
పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో అఖిలపక్ష సమావేశం ఈ నెల 30న జరగనుంది. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ఈ నెల 31 నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం నిర్వహించనుంది. -మిగతా 3 లో




## టెన్త్ విద్యార్థులకు స్నాక్స్

- ఫిబ్రవరి 1 నుంచి ప్రారంభం
- ఉత్తర్వులు విడుదల

**హైదరాబాద్**
రాష్ట్రంలో పదోతరగతి వార్షిక పరీక్షలు మార్చి 21 నుంచి ప్రారంభం కానున్నాయి. ఏప్రిల్ నాలుగో తేదీ వరకు ఈ పరీక్షలు జరుగుతాయి. ప్రభుత్వ, జిల్లా పరిషత్ ఉన్నత -మిగతా 3 లో

## దేశానికే ఆదర్శంగా నిలిచిన తెలంగాణ




- సమగ్ర కులగణనపై ఇంటింటి సమగ్ర సర్వే సక్సెస్
- రెండ్రోజుల్లో ముసాయిదా నివేదిక
- ఫిబ్రవరి 2న క్యాబినెట్ సబ్ కమిటీకి అందజేత
- అధికారులు, ఉద్యోగులను అభినందించిన సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్**
సమగ్ర కులగణనపై రాష్ట్రంలో ఇటీవల చేపట్టిన సమగ్ర ఇంటింటి సర్వే దేశవ్యాప్తంగా అందరి దృష్టిని ఆకర్షించిందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి తెలిపారు. బుధవారం హైదరాబాద్‌లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సమగ్ర కులగణనపై సీఎం సమీక్షా సమావేశం -మిగతా 3 లో

## ఆందోళన కలిగిస్తున్న ట్రంప్ నిర్ణయాలు



### ఉద్యోగుల సంఖ్యను తగ్గించే యత్నాలు
### బై అవుట్‌ను ప్రకటిస్తూ మెమో విడుదల

**వాషింగ్టన్,**
ఎన్న నిర్ణయాలు ఆందళన కలిగిస్తున్నాయి. తాజాగా అమెరికాలో ప్రభుత్వ ఉద్యోగుల సంఖ్యను తగ్గించడమే లక్ష్యంగా ట్రంప్ సర్కారు బైఅవుట్‌ను ప్రకటించింది. ఈమేరకు ఆఫీస్ ఆఫ్ పర్సనల్ మేనేజ్‌మెంట్ నుంచి ఒక మెమో వెలువడింది. ప్రభుత్వ ఉద్యోగుల ప్రమాణాలు, ప్రవర్తన, అనుకూలతలను పెంచేందుకు ఈ నిర్ణయం తీసుకొన్నట్లు వెల్లడించారు. ఈమేరకు ఒక ఈమెయిల్ 20 లక్షల మంది ఉద్యోగులకు వెళ్లింది. స్వచ్ఛందంగా ఉద్యోగాల ను వదులుకొంటే ఎనిమిది నెలల జీతం ఇస్తారని అందులో పేర్కొన్నారు. ఫిబ్రవరి 6వ తేదీలోపు ఓ నిర్ణయానికి రావాలని దానిలో వెల్లడించారు. ఉద్యోగాలు మానేద్దామని అనుకొని -మిగతా 3 లో



## వ్యవసాయానికి మొదటి ప్రాధాన్యత

- జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ అభివృద్ధికి సహకారం
- శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్
- వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని సందర్శించిన స్పీకర్

**రాజేంద్రనగర్**
ప్రభుత్వం వ్యవసాయానికి మొదటి ప్రాధాన్యత ఇస్తోందని శాసన సభ స్పీకర్ గడ్డం -మిగతా 3 లో




## మోగిన ఎన్నికల నగారా

- పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ విడుదల
- ఫిబ్రవరి 3వ తేదీన నోటిఫికేషన్.. 27న ఎన్నికలు

**హైదరాబాద్,**
తెలంగాణలో పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. ఈ ఎమ్మెల్సీ ఎన్నికలకు ఫిబ్రవరి 3వ తేదీన నోటిఫికేషన్ విడుదల కానుంది. ఫిబ్రవరి 27న పోలింగ్ నిర్వహించనున్నారు. మార్చి 3న ఓట్ల లెక్కింపు చేపట్టి, ఫలితాలను వెల్లడించనున్నారు. -మిగతా 3 లో

## పాక్ ఉగ్రవాదులతో వరంగల్ వాసికి లింక్ జక్రియాను చెన్నైలో అరెస్ట్ చేసిన పోలీసులు



**వరంగల్,**

వరంగల్ లో ఉగ్రవాదుల కదలికలు తీవ్ర కలకలం రేపుతున్నాయి. నగరానికి చెందిన వ్యక్తికి పాకిస్తాన్ ఉగ్రవాదులతో లింకులు ఉన్నట్లు పెద్దఎత్తున ఆరోపణలు గుప్పుమన్నాయి. ఉగ్రవాదుల కదలికల ప్రచారంతో వరంగల్‌లో తీవ్ర కలకలం రేగుతోంది. వరంగల్ జానిపీరీలకు చెందిన జక్రియాకు పాకిస్తాన్ టెర్రరిస్టులతో సంబంధాలు ఉన్నాయని నిఘావర్గాలు అనుమానిస్తున్నాయి. ఈ మేరకు అతన్ని చెన్నై ఎయిర్‌పోర్ట్‌లో పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. ఈనెల 25న శ్రీలంకకు వెళ్తుండగా.. జక్రియాను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. కాగా, కొంతకాలంగా వరంగల్ శివనగర్ అండర్ బ్రిడ్జ్ వద్ద నిందితుడు జక్రియా బిర్యానీ సెంటర్ నడుపుతున్నట్లు తెలుస్తోంది. అతనికి కొన్నేళ్లుగా పాకిస్తాన్ ఉగ్రవాదులతో సంబంధాలు ఉన్నట్లు జోరుగా ప్రచారం సాగుతోంది.

## అర్హులందరికీ ఇళ్లు, రేషన్ కార్డులు ఇవ్వాలి

**-సిఎం రేవంత్ రెడ్డికి బండి సంజయ్ లేఖ**




హైదరాబాద్,

రాష్ట్రంలో రైతు భరోసా, ఆత్మీయ భరోసా, ఇళ్లు, రేషన్ కార్డులను అర్హులందరికీ అందించకపోవడం దారుణమని కేంద్రవ మంత్రి బండి సంజయ్ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన 70లక్షల మంది రైతులుంటే.. ఇప్పటివరకు 65 లక్షల మంది రైతుల ఖాతాల్లో డబ్బు జమ చేయలేదని చెప్పారు. 10 లక్షల మంది వ్యవసాయ కూలీలుంటే నేటికీ 9 లక్షల 80 వేల మంది రైతుల ఖాతాల్లో డబ్బులు ఎందుకు వేయడంలేదని ప్రశ్నించారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సంజయ్ లేఖ రాశారు.'40 లక్షల కొత్త రేషన్ కార్డులిస్తామని 42,267 మందిని మాత్రమే గుర్తించడం హాస్యాస్పదంగా ఉంది. రాష్ట్రవ్యాప్తంగా 30 లక్షల కుటుంబాలు అర్హులైనప్పటికీ, నేటికీ ఒక్కరంటే ఒక్కరికి కూడా ఇంటిని నిర్మించకపోవడం సిగ్గు చేటు. ఇళ్ల నిర్మాణం కోసం రాష్ట్ర బ్జడెట్‌లో రూ.7 వేల కోట్లకుపైగా కేటాయింపులు చేసినా.. నయాపైసా ఖర్చు చేయకపోవడం దారుణం. ముఖ్యమంత్రే ఇచ్చిన హామీలనే అమలు చేయలేకపోతే.. మీ నేతృత్వంలో పనిచేసే అధికారులు ఏ విధంగా జవాబుదారీతనంతో పనిచేయగలరు?. ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో రాష్ట్ర సర్కార్ విఫలమైంది. ఇకనైనా అర్హులకు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇళ్లను అందించాలి' అని లేఖలో బండి సంజయ్ డిమాండ్ చేశారు

## పథకాలపై విస్తృత ప్రచారం చేయాలి

**- మంత్రి పొంగులేటి ఆదేశం**




**-హైదరాబాద్**

రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు విస్తృత ప్రచారం చేయాలని రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఆదేశించారు. సమాచార పౌర సంబంధాల ఎంప్లాయీస్ అసోసియేషన్-2025 సంవత్సర నూతన క్యాలెండర్‌ను మంత్రి హైదరాబాద్‌లోని తన క్యాంపు కార్యాలయంలో బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను గ్రామ గ్రామాన ప్రజలకు భారీగా ప్రచారం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు డైరెక్టర్ డీఎస్. జగన్, డిప్యూటీ డైరెక్టర్ మధుసూదన్, అసిస్టెంట్ డైరెక్టర్ లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు.

# జడలు విప్పలుతున్న అంతుచిక్కని వ్యాధి

**-వాంతులు విరేచనాలతో పెరుగుతున్న రోగుల సంఖ్య**

**-ఆస్పత్రలకు క్యూ కడుతున్న జనాలు**




**పుణె,**

పూణెలో అంతుచిక్కని వ్యాధి రోజురోజుకీ జడలు విప్పుకుని వికృతంగా మారుతుంది. వాంతులు, విరుచనాలతో ఆస్పత్రుల్లో చేరుతున్న రోగులు క్రమంగా పక్షవాతం బారీన పడుతున్నారు. అయితే ఈ వ్యాధి ఎటునుంచి వ్యాపిస్తుందో ఇంత వరకు అధికారులు గుర్తించలేకపోయారు. దీంతో ఇప్పుడు సర్వత్రా ఆందోళన నెలకొంది. కొందరు నీటి ద్వారా అని చెబితే.. మరికొందరు పచ్చి మాంసం ద్వారా అని చెబుతున్నారు.. ఏడాది జనవరి మధ్యలో పూణేలోని కిర్కత్‌వాడి ప్రాంతానికి చెందిన 50 ఏళ్ల మహిళ పక్షవాతానికి గురై పూణెలోని హాస్పిటల్‌లో చేరింది. పూణేలోని సిన్హాగడ్ రోడ్‌కు సమీపంలోని వారి టౌన్‌షిప్‌లో వారం రోజుల క్రితం డయేరియాతో బాధపడుతున్న మహిళ ఉన్నట్లుండి నడుం కింది భాగంలో తిమ్మిరి, చివరికి పక్షవాతానికి గురైనట్లు బాధిత మహిళ భర్త వైద్యులకు తెలిపాడు. ఆ తర్వాత టౌన్‌షిప్‌లోని మరో ముగ్గురు ఇదే లక్షణాలతో ఆసుపత్రిలో చేరారు. ఈ నలుగురు రోగులకు ఉః÷ూ బాక్టీరియల్ ఇన్ఫెక్షన్ ఉన్నట్లు నిర్ధారణ అయింది. మొదటి రోగి మల నమూనా పరీక్షలో క్యాంపిలోబాక్టర్ జెజుని అనే వ్యాధికారక బ్యాక్టీరియాను వైద్యులు గుర్తించారు. క్యాంపిలోబాక్టర్ జెజుని అనేది కలుషితమైన నీరు, పచ్చి పాలు, కలుషితమైన మాంసం ద్వారా వ్యాపించే బ్యాక్టీరియా. జనవరి నెలారంభం నుంచి ఇదే నగరంలో 110 గులియన్-బారే సింద్రోమ్ అనుమానిత కేసులు నమోదయ్యాయి. పూణేకు చెందిన రోగి సోలాపూర్‌లో సింద్రోమ్‌కు చికిత్స పొందుతూ శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది కారణంగా ఆదివారం మరణించాడు. పూణేలో మరో 13 మంది రోగులు వెంటిలేటర్ సపోర్టుతో చికిత్స పొందుతున్నారు. మొత్తం రోగులలో 20 తొమ్మిదేళ్ల కంటే తక్కువ వయస్సున్న పిల్లలు కూడా ఉన్నారు. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ ద్వారా స్టూల్ శాంపిల్స్‌ను పరీక్షించిన 44 మంది రోగులలో, ఐదుగురికి క్యాంపిలోబాక్టర్ జెజుని ఇన్‌ఫెక్షన్లు ఉండగా, 14 మందికి నోరోవైరస్ ఉన్నట్లు కనుగొన్నారు. నోరోవైరస్ ఒక వ్యక్తి నుంచి మరొకరికి ప్రత్యక్షంగా తాకడం, గాలి ద్వారా వ్యాపిస్తుంది. రెండు వ్యాధికారకాలు జ్వరం, కడుపు నొప్పి, విరేచనాలు కలిగిస్తాయి. రెండు మూడు రోజుల తర్వాత ఈ లక్షణాలు తగ్గుతాయి. ఆ తర్వాత మూడు రోజులు లక్షణరహితంగా ఉంటారు. ఇది క్రమంగా తిమ్మిరిగా మారి పక్షవాతానికి దారి జీబీఎస్ వ్యాధిగా అభివృద్ధి చెందుతుందని.. ఇన్‌ఫెక్షియస్ వ్యాధుల నిపుణుడు డాక్టర్ అమిత్ ద్రావిడ్ తెలిపారు. సింద్రోమ్‌లో రోగుల రోగనిరోధక వ్యవస్థ, నరాల కణాలపై దాడి చేస్తుంది. ఇది వ్యాధికారక జీవిని యాక్టివ్ చేయడం వల్ల పక్షవాతం, తిమ్మిరి, బలహీనతకు దారితీస్తుంది. ఇది రోగి ఒంట్లో రోజులు, సంవత్సరాలు కూడా ఉంటుంది. కొన్ని సందర్భాల్లో ఇది మరణానికి కారణమవుతుంది. ప్రస్తుతం పూణేలో క్యాంపిలోబాక్టర్, నోరోవైరస్ ఇన్ఫెక్షన్ల వ్యాప్తి తీవ్రంగా ఉంది. జా సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ స్టేట్స్ ప్రకారం.. క్యాంపిలోబాక్టర్ సోకిన ప్రతి వెయ్యి మంది రోగులలో ఒకరికి ఉః÷ూ (ఉబీత్తి÷÷జీతిని-ఃజీసస। ÷ూనిటసనీప।) సింద్రోమ్ అభివృద్ధి అవుతుందని, అయితే నోరోవైరస్ విషయంలో ఈ మార్పు కాస్త అరుదుగా ఉంటుందని పేర్కొంది.

# మహాకుంభ్ దుర్ఘటనపై ప్రధాని మోదీ దిగ్భ్రాంతి

**-ఘటనపై యూపీ సీఎం యోగి ఆదిత్యానాథ్ తక్షణ స్పందన**

**-సహాయక చర్యలపై సిఎంతో ప్రధాని పలుమార్లు సమీక్ష**

**-ఘటనపై ఆరా తీసిన హోంమంత్రి అమిత్ షా**



**న్యూఢిల్లీ/**

మహాకుంభ్ దుర్ఘటనపై ప్రధాని మోదీ.. యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్‌లు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈ ఘటనపై తక్షణ సహాయక చర్యలకు ముఖ్యమంత్రి యోగి ఆదేశించారు. ఘటన జరిగిన వెంటనే ప్రధాని మోడీ ఇప్పటికే మూడుసార్లు యోగితో మాట్లాడి అక్కడి పరిస్థితులను తెలుసుకున్నారు. కుంభమేళా పరిస్థితి పై ప్రధాని మోదీ సమీక్షిస్తూనే ఉన్నారు. తక్షణమే సహాయక చర్యలు చేపట్టాలని ప్రధాని ఆదేశించారు. యూపీ ప్రభుత్వ అధికారులతో ఆయన టచ్‌లోనే ఉన్నారు. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు చేపట్టాల్సిన చర్యల్ని ఆయన సూచించారు. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా కూడా యూపీ సీఎంతో పరిస్థితి గురించి తెలుసుకున్నారు. మహాకుంభమేళా లో తొక్కిసలాట జరగడంతో భక్తులకు యుపి సిఎం యోగి ఆదిత్యనాథ్ విజ్ఞప్తి చేశారు. గంగామాతకు సమీపంలోని ఘాట్ వద్ద స్నానాలు చేయాలని సూచించారు. త్రివేణి సంగమం కేంద్రం వైపు వెళ్లి మొక్కులు చెల్లించడానికి ఎవరూ వెళ్లందంటూ భక్తులను కోరారు. అమృత స్నానం కోసం చాలా ఘాట్‌లు ఏర్పాటు చేశామని, అక్కడ స్నానాలు చేయాలని కుంభమేళాలో ప్రచారం చేశారు. మౌని అమవాస్య సందర్భంగా యుపిలోని ప్రయాగ్ రాజ్ కు భక్తులు తండోపతండాలుగా తరలి రావడంతో తొక్కిసలాట జరిగింది. ఈ తొక్కిసలాటలో 20మృతి చెందగా 50 మందికి పైగా భక్తులు తీవ్రంగా గాయపడిన విషయం తెలిసిందే.

ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక కుంభమేళాలో విషాదం చోటుచేసుకోవడంతో అంతా దిగ్భ్రాంతి నెలకొంది. మౌని అమావాస్య సందర్భంగా నెలకొన్న రద్దీ కారణంగా తొక్కిసలాట జరిగి పలువురు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధితులకు అన్నివిధాలా అండగా ఉంటామన్నారు. 'ప్రయాగ్‌రాజ్ మహా కుంభమేళాలో చోటుచేసుకున్న విషాదం తీవ్ర విచారకరం. ఈ ఘటనతో తమ ప్రియమైన వారిని కోల్పోయిన భక్తులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నా. బాధితులకు స్థానిక యంత్రాంగం అన్నివిధాలా సాయం చేస్తోంది. దీని గురించి ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌తోనూ మాట్లాడా. రాష్ట్ర ప్రభుత్వంతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నా' అని మోదీ తన 'ఎక్స్' ఖాతాలో రాసుకొచ్చారు.మౌని అమావాస్య సందర్భంగా ప్రయాగ్‌రాజ్‌లోని త్రివేణి సంగమం వద్ద పుణ్యస్నానాల కోసం భక్తులు పోటెత్తారు. ఈక్రమంలోనే బుధవారం తెల్లవారుజామున రద్దీ విపరీతంగా పెరిగిపోయింది. బారికేడ్లు విరగడంతో తొక్కిసలాట చోటుచేసుకుంది. ఈ ఘటనలో కనీసం 20 మంది మృతిచెందినట్లు పలు మీడియా కథనాలు చెబుతున్నాయి.

# పరువు హత్య కేసులో విస్తుపోయే నిజాలు





**అమరావతి,**

రాష్ట్రంలో సంచలన సృష్టించిన సూర్యాపేట పరువు హత్య కేసులో ఆసక్తికరమైన విషయాలు వెలుగు చూస్తున్నాయి. వడ్లకొండ కృష్ణ అలియాస్ మాలబంటిని హత్య చేసి మృతదేహాన్ని కారు డిక్కీలో వేసుకుని రాత్రి 8 గంటల పాటు నిందితులు షికారు చేశారు. పరువు హత్యకు భార్గవి నానమ్మే ప్రతీకారమే కారణమని పోలీసులు ప్రాథమిక నిర్ధారణకు వచ్చారు. కృష్ణను హత్య చేసేందుకు నిందితులు రెండు నెలల క్రితమే ప్లాన్ చేసినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. సూర్యాపేటకు చెందిన కృష్ణ అలియాస్ మాలబంటి, పిల్లలమర్రికి చెందిన నవీన్ ఇద్దరి సాధారణ పరిచయమే ఉంది. నవీన్ సోదరి భార్గవిని ఓ యువకుడు లైంగికంగా వేధించాడు. దీంతో నవీన్.. కృష్ణ సహాయంతో ఆ యువకుడిని బెదిరించారు. ఆ తర్వాత నవీన్.. కృష్ణలిద్దరూ స్నేహితులుగా మారారు. కృష్ణ తరుచూ పిల్లలమర్రిలోని నవీన్ ఇంటికి వస్తూపోతూ ఉండేవాడు. ఇదే క్రమంలో భార్గవి, కృష్ణలు ప్రేమలో పడ్డారు. అయితే భార్గవికి ఓ ప్రభుత్వ ఉద్యోగికి ఇచ్చి పెళ్లి చేసేందుకు కుటుంబ సభ్యులు నిర్ణయించారు. ఇంతలోనే భార్గవి, కృష్ణలు ఆరు నెలల క్రితం ఇంటి నుంచి పారిపోయి స్నేహితుల సమక్షంలో పెళ్లి చేసుకున్నారు. భార్గవి గౌడ కులానికి చెందిన యువతి కాగా, కృష్ణ ఎస్సీ వర్గానికి చెందినవాడు. అయితే వీరి కులాంతర ప్రేమ వివాహాన్ని భార్గవి కుటుంబ సభ్యులు తీవ్రంగా వ్యతిరేకించారు. కొన్ని నెలలుగా తన కుమారుడు, మనుమళ్లను భార్గవి నానమ్మ బుచ్చమ్మ రెచ్చగొడుతోంది. స్నేహితుడుగా వచ్చి తన సోదరిని ప్రేమ పేరుతో పెళ్లి చేసుకోవడాన్ని నవీన్ జీర్ణించుకోలే కృష్ణపై రగిలిపోయాడు. దీనికి తోడు భార్గవి ఇంట్లో ఆధిపత్యాన్ని చలాయించే నానమ్మ బుచ్చమ్మ కూడా నవీన్‌ను మరింత రెచ్చగొట్టింది. కృష్ణ అలియాస్ మాలబంటిని హత్య చేసేందుకు రెండు నెలల క్రితమే పథకం వేశాడు నవీన్. తాళ్లగడ్డకు చెందిన మహేశ్ తోపాటు నల్గొండకు చెందిన యువకుడి సాయాన్ని నవీన్ తీసుకున్నాడు. ఈ ప్లాన్ లో భాగంగానే కృష్ణతో మహేశ్ స్నేహం చేస్తున్నట్లు నటించాడు. కృష్ణను హత్య చేసే పథకాన్ని జనవరి 19వ తేదీన అమలు చేయాలని చూసినా సాధ్యం కాలేదు. చివరికి జనవరి 27వ తేదీ ఆదివారం రాత్రి కాపు కాసి హతమార్చారు. స్నేహితుడు బైరు మహేష్ ఫోన్ చేయడంతో కృష్ణ ఆదివారం సాయంత్రం ఐదు గంటల సమయంలో ఇంటి నుంచి బయటకు వెళ్ళాడు. సూర్యాపేట శివారులో ఉన్న మహేష్ వ్యవసాయ పొలం వద్ద కృష్ణను నవీన్, మహేష్ మరో నలుగురు కలిసి ఉరి వేసి హత్య చేశారు. రాత్రంతా కారులో మృతదేహంతో షికారు. కృష్ణ మృతదేహాన్ని ఎక్కడ పడవేయాలో తెలియక కారు డిక్కీలో వేసుకుని రాత్రివేళ 8 గంటల పాటు ఆరుగురు నిందితులు తిరిగారు. హత్య చేసిన తర్వాత మృతదేహాన్ని కారులో ఆత్మకూర్(ఎస్) మండలం పాత సూర్యాపేటలో బంధువుల ఇంటి వద్ద ఉన్న బుచ్చమ్మకు చూపించి సంతృప్తి పరిచారు. అనంతరం నల్గొండలో ఉన్న మరో మిత్రుడికి డెడ్ బాడీని చూపారు. మృతదేహాన్ని నల్గొండ పరిసరాల్లోనే వదిలేయాలని భావించినా సాధ్యం కాక తిరిగి సూర్యాపేటకు తీసుకొచ్చారు. చివరికి పిల్లలమర్రి సమీపంలోని మూసీ కాల్వకట్టపై మృతదేహాన్ని వదిలేసి నిందితులందరూ పరారయ్యారని పోలీసులు తెలిపారు. భార్గవి నానమ్మ బుచ్చమ్మ తోపాటు సోదరుడు నవీన్, మహేష్ లతో పాటు మరో నలుగురు నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల విచారణలో ఈ పరువు హత్య కేసులో విస్తుపోయే విషయాలు వెలుగు చూశాయి.

# మహాకుంభ మేళాలో భారీ విషాదం

(మొదటి తరువాయి)

సంగమంకు చేరుకున్న వేళ తొక్కిసలాట చోటు చేసుకుంది. బుధవారం ఇవాళ తెల్లవారుజామున 3 గంటల సమయంలో అక్కడ తొక్కిసలాట జరిగింది. ఆ తొక్కిసలాటలో 20మంది మృతిచెందారని ప్రాథమిక సమచారం. మరో 50 మందికిపైగా గాయపడినట్లు తెలుస్తోంది. ప్రయాగ్‌రాజ్‌లోని స్వరూపరాణి ఆస్పత్రికి మృతదేహాలను తరలించారు. అక్కడ పోస్టు మార్టం నిర్వహించిన తరవాత మృతదేహాలను బంధువుకలు అప్పగించనున్నారు. తొక్కిసలాట వల్ల 13 అకాడాలు అమృత స్నానం రద్దు చేసుకున్నాయి. ఈ నేపథ్యంలో వాళ్లు ప్రకటన జారీ చేశారు. త్రివేణి సంగమంలో తొక్కిసలాట జరిగిన ప్రదేశానికి ఉదయం సుమారు 70 అంబులెన్సులు చేరుకున్నాయి. దాదాపు మూడు గంటల పాటు తరలింపు పక్రియ జరిగింది. అమావాస్య రోజున స్నానం చేయాలన్న ఉద్దేశంతో.. కోట్ల సంఖ్యలో భక్తులు ప్రయాగ్‌రాజ్‌కు చేరుకున్నారు. అధికారులు అంచనా ప్రకారం.. ఇప్పటికే 5 కోట్ల మంది ప్రయాగ్‌రాజ్ పరిసరాల్లో ఉన్నట్లు తెలుస్తోంది. దీనికి తోడు సాయంత్రం వరకు ఆ సంఖ్య పెరిగే అవకాశాలు ఉన్నాయి.మౌని అమావాస్య కారణంగా నెలకొన్న రద్దీతో తొక్కిసలాట ఘటన చోటుచేసుకొని పదుల సంఖ్యలో భక్తులు ప్రాణాలు కోల్పోయినట్లు తెలుస్తోంది. అనేకమంది గాయపడ్డారు. ఆ భయానక క్షణాలను కొంతమంది ప్రత్యక్ష సాక్షులు మీడియాతో పంచుకున్నారు. విపరీతమైన రద్దీ వల్ల ఎటు వెళ్లాలో తెలియక గందరగోళ పరిస్థితి నెలకొందని తెలిపారు. చీకట్లో కన్పించని చెత్త బుట్టలు కాళ్లకు తగలడంతో చాలామంది కింద పడిపోయారని పేర్కొన్నారు. 'తెల్లవారుజామున 2 గంటల ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది. మౌని అమావాస్య నేపథ్యంలో త్రివేణి సంగమం వద్ద పుణ్యస్నానాలు చేసేందుకు ఒక్కసారిగా భక్తులు బయల్దేరారు. తలపై పెద్దపెద్ద లగేజీలతో భక్తులు తరలివచ్చారు. అయితే, ఎటునుంచి వెళ్లాలి.. ఎక్కడ స్నానమాచరించాలన్న దానిపై ఎవరికీ అవగాహన లేదు. పైగా.. యాత్రికుల కోసం ఈ ప్రాంతంలో పెద్ద సంఖ్యలో ఇనుప చెత్త డబ్బాలను ఏర్పాటుచేశారు. చిమ్మచీకట్లో అవి ఎవరికీ కన్పించలేదు. దీంతో వాటికి తగిలి చాలామంది కింద పడిపోయారు. ఈ క్రమంలోనే తొక్కిసలాట జరిగింది' అని ప్రత్యక్ష సాక్షి ఒకరు తెలిపారు. చెత్త డబ్బా తగిలి తాను కూడా కింద పడిపోయాయని, ఎలాగోలా అక్కడినుంచి కుటుంబంతో బయటపడ్డానని చెప్పారు. వేరే భక్తులను కాపాడే క్రమంలో స్వల్పంగా గాయపడినట్లు వివరించారు. మరో ప్రత్యక్ష సాక్షి మాట్లాడుతూ.. 'ఈ ప్రాంతం నుంచి బయటకు వెళ్లే మార్గాలు పూర్తిగా మూసుకుపోయాయి. దానివల్లే పరిస్థితి మరింత తీవ్రంగా మారింది. చాలామంది మా కళ్ల ముందే కింద పడిపోయారని తెలిపారు. త్రివేణి సంగమానికి కిలోమీటరు దూరంలో ఈ ఘటన చోటుచేసుకుంది. భక్తులంతా సంగమం ప్రధాన ఘాట్ వద్దే స్నానాలు చేసేందుకు యత్నించగా ఆ మార్గంలోని బారికేడ్లు విరిగి తొక్కిసలాట చోటుచేసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. క్షతగాత్రులను వెంటనే సమీపంలోని ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. అయితే, మృతుల సంఖ్యపై యూపీ సర్కారు ఎలాంటి ప్రకటన చేయకపోవడం గమనార్హం. తొక్కిసలాట ఘటనతో త్రివేణి సంగమం వద్ద కొంతసేపు పుణ్య స్నానాలను నిలిపివేశారు. పరిస్థితి అదుపులోకి వచ్చిన తర్వాత పునరుద్ధరించారు. మౌని అమావాస్యను పురస్కరించుకొని భక్తులు పెద్దఎత్తున ప్రయాగ్‌రాజ్ కు చేరుకున్నారు. బుధవారం తెల్లవారుజాము నుంచి ఉదయం 9 గంటల వరకు దాదాపు 3 కోట్ల మంది పుణ్య స్నానమాచరించినట్లు అధికారులు తెలిపారు. 12 పూర్ణ కుంభమేళాలతో సమానమైన మహా కుంభమేళాను 144 ఏళ్లకోసారి నిర్వహిస్తారు. అందుకే ఈసారి భక్తుల తాకిడి విపరీతంగా ఉంది. జనవరి 13న మొదలైన ఈ మహా కుంభమేళా ఫిబ్రవరి 26 వరకు 45 రోజుల పాటు కొనసాగనుంది. ఇప్పటివరకు 20 కోట్ల మందికి పైగా భక్తులు కుంభమేళాను దర్శించుకొని పుణ్య స్నానాలు ఆచరించారు.

# ఇస్రో ప్రయోగాలకు వందనం

(మొదటి తరువాయి)

వ్యవస్థ నావిక్ సిరీస్‌లోని ఈ రెండో ఉపగ్రహం కచ్చితమైన పొజిషన్, వేగం, టైమింగ్‌తో భారత ఉపఖండం అవతల 1500 కి.మీ పరిధి వరకు యూజర్లకు కచ్చితమైన గమన సూచనలు అందిస్తుంది. 50.9 మీటర్ల పొడవైన రాకెట్ జీఎస్ఎల్వీ-ఎఫ్12 మిషన్‌లో ఎన్‌వీఎస్-01 ఉపగ్రహాన్ని గతేడాది మే 29 విజయవంతంగా అంతరిక్షంలోకి ప్రవేశపెట్టింది. నేడు నింగిలోకి దూసుకెళ్లిన 2,250 కిలోల బరువైన ఎన్‌వీఎస్-02 శాటిలైట్‌ను యూఆర్ శాటిలైట్ కేంద్రంలో రూపొందించి అభివృద్ధి పరిచారు. ఇందులో రేజింగ్ పేలోడ్‌కు అదనంగా ఎల్1, ఎల్5 నావిగేషన్ పేలోడ్లు ఉన్నాయి. ఈ ఉపగ్రహం అందించే నావిగేషన్ సమాచారాన్ని గగనతల, భూతల, జల మార్గాల్లో ఉపయోగించుకోవచ్చు. విమానాల నిర్వహణకు, మొబైల్స్‌లో స్థాన ఆధారిత సేవలకు, ఉపగ్రహాల కక్ష్య నిర్ధారణకు, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ ఆధారిత అప్లికేషన్లకు, ఈ ఉపగ్రహపు నావిగేషన్‌ను వాడుకోవచ్చని ఇస్రో తెలిపింది. భారత్ తన మొదటి పెద్ద ఉపగ్రహాన్ని 1970, ఆగస్టు 10న శ్రీహరికోట నుంచి ప్రయోగించింది. ఇస్రో 99 ప్రయోగాలు చేయడానికి 46 ఏండ్ల సుదీర్ఘ కాలం పట్టింది. ఇప్పటివరకు ఇస్రో సాధించిన ప్రగతి వెనుక పలు తరాల శాస్త్రవేత్తల కృషి ఉన్నదని సతీశ్ ధావన్ అంతరిక్ష కేంద్రం సంచాలకులు రాజరాజన్ మంగళవారం మీడియాకు తెలిపారు. స్వదేశీ పరిజ్ఞానాన్ని ఎప్పటికప్పుడు పెంపొందించుకుంటూ అత్యుత్తమ అంతరిక్ష సంస్థగా ఎదిగిన ఇస్రో భారత అంతరిక్ష చరిత్రలో మరో మైలురాయిని సాధించింది. ఇస్రో తన వందో ప్రయోగాన్ని బుధవారం ఉదయం ప్రయోగించింది. శ్రీహరికోట సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి బుధవారం ఉదయం 6-23 గంటలకు రాకెట్‌ని ప్రయోగించింది. రెండవ లాంఛ్ ప్యాడ్ నుంచి రాకెట్ నిప్పులు చెరుగుతూ నింగిలోకి దూసుకుపోయింది. ఇస్రో అభివృద్ధి చేసిన నావిగేషన్ ఉపగ్రహాన్ని రాకెట్ నింగిలోకి మోసుకెళ్లింది. భూమికి 36 వేల కి.మీ ఎత్తున ఆర్బిట్‌లో ఉపగ్రహాన్ని ప్రవేశపెట్టనుంది. ఈ క్రమంలో ఇస్రో శాస్త్రవేత్తలు, ఉద్యోగుల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఇస్రోకి ఇది వందవ రాకెట్ ప్రయోగం. కాగా డాక్టర్ నారాయణన్ ఇస్రో ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టాక ఇది మొదటి ప్రయోగం. కాగా ఈ ప్రయోగం విజయవంతమైంది. ఈ ఏడాది ఆరంభంలోనే నింగిలో రెండు ఉపగ్రహాలని డాకింగ్ ద్వారా రెండు కలిపి ఇస్రో సత్తా చాటింది. ఈ ఏడాది మరో రెండు డాకింగ్ ఉపగ్రహాలను ఇస్రో నింగిలోకి పంపనుంది. అతిత్వరలో అంతరిక్షంలో స్పేస్ స్టేషన్ నిర్మాణానికి సన్నాహాలు చేస్తోంది. 27 గంటల 30 నిమిషాల కౌంట్ డౌన్ అనంతరం బుధవారం ఉదయం సరిగ్గా 6.23 గంటలకు ఈ-15 రాకెట్‌ని ప్రయోగించారు. రాకెట్ నిప్పులు చెరుగుతూ నింగిలోకి దూసుకుపోయింది. భూమికి 36 వేల కి.మీ ఎత్తున ఉత్కక్ష ఆర్బిట్‌లోకి ఉపగ్రహాన్ని ప్రవేశపెట్టింది. దీంతో ఇస్రో శాస్త్రవేత్తలు, ఉద్యోగుల్లో ఆనందం వెల్లివెరిసింది. భారత భూభాగంపై సముద్ర తీరానికి 1500 కి.మీ మేర మెరుగైన నావిగేషన్ సిస్టం అందుబాటులోకి తీసుకు రావడమే లక్ష్యం. అమెరికా తరహాలో జీపిఎస్, వ్యవసాయం, అత్యవసర సేవలు, విమానాల రవాణా, మొబైల్ లొకేషన్ సేవలు అందుబాటులోకి రానున్నాయి. ప్రపంచ దేశాలకు మన దేశకీర్తిని ఇస్రో మరోసారి చాటింది. ఈ సందర్భంగా ఇస్రో ఛైర్మన్ డాక్టర్ వీ.నారాయణన్ మాట్లాడుతూ.. ప్రయోగం జరిగిన 19 నిమిషాల 10 సెకండ్ల రాకెట్ ప్రయాణం తరువాత ఉపగ్రహం కక్షలోకి చేరుకుందన్నారు. ఉపగ్రహం 10 ఏళ్ళ పాటు అంతరిక్షం నుంచి నావిగేషన్ సేవలు అందిస్తుందని, ఈ ప్రయోగ విజయం భారత దేశానికి ముఖ్యమైన మైలు రాయి అని ఆయన వ్యాఖ్యానించారు. ఇది ఇస్రో ప్రయోగించిన వందవ రాకెట్ కావడంతో ప్రత్యేకత సంతరించుకుందని.. ఇస్రో విశిష్ట ప్రయోగాల అభివృద్ధిలో సతీష్ ధావన్, ఏపీజే అబ్దుల్ కలామ్ అందించిన సేవలు మరువలేనివని అన్నారు. ఇస్రో ఇప్పటి వరకు తన 100 ప్రయోగాల ద్వారా 548 శాటిలైట్‌లను కక్ష్యల్లోకి ప్రవేశపెట్టిందని డాక్టర్ వీ.నారాయణన్ పేర్కొన్నారు.

## వ్యవసాయానికి మొదటి ప్రాధాన్యత

(మొదటి తరువాయి)

ప్రసాద్‌కుమార్ అన్నారు. వ్యవసాయ రంగానికి మొదటి ప్రాధాన్యతనిస్తూ రుణమాఫీ, రైతు భరోసా, రైతు భీమా, వడ్లకు బోనస్, 24 గంటల ఉచిత విద్యుత్ వంటి ఎన్నో పథకాలని అమలు చేస్తున్నట్టు వివరించారు. ఏడాదికి వ్యవసాయ రంగానికి సుమారు 50 వేల కోట్లు ఖర్చు పెడుతున్నామని తెలిపారు. రంగారెడ్డి జిల్లాలోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని బుధవారం స్పీకర్ సందర్శించారు. రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాల ఆడిటోరియంలో విద్యార్థులతో ఇష్టాగోష్టి కార్యక్రమంలో ప్రసంగించారు.

తన సొంత జిల్లాలో ఉన్న ఈ విశ్వవిద్యాలయం అంటే తనకెంతో అభిమానం అన్నారు. తన జిల్లా పరిధిలోని తాండూర్ కందికి భౌగోళిక గుర్తింపు లభించి అంతర్జాతీయ ఖ్యాతిని ఆర్జించడం సంతోషదాయకం అన్నారు. ఈ గుర్తింపు వెనక ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ కృషి ఎంతో ఉందన్నారు. సమర్థులు, మేధావి అయిన ఉపకులపతి ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్య నేతృత్వంలో వ్యవసాయ విశ్వవిద్యాలయం మరింత ఉన్నత స్థానాన్ని అధిరోహించాలని ఆకాంక్షించారు. విశ్వవిద్యాలయం భూములు, ఆస్తుల పరిరక్షణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని, అందుకు తాను పూర్తిగా సహకరిస్తానని చెప్పారు. విశ్వవిద్యాలయానికి సంబంధించి నిధులు, నియామకాలు, బోధన బోధనేతర సమస్యల గురించి స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్, ఉపకులపతిని తీసుకొని ముఖ్యమంత్రితో చర్చిస్తామని హామీ ఇచ్చారు. గత పాలకుల అస్తవ్యస్త పరిపాలన వల్ల రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయిందన్నారు. గత పాలకులు చేసిన అప్పులు, వడ్డీలు ప్రస్తుత ప్రభుత్వానికి తలకు మించిన భారం అయిందన్నారు. అయినా అన్నిటినీ ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ రైతులకు అధిక మొత్తం నిధులు కేటాయిస్తూ, అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ, ప్రభుత్వ ఉద్యోగులకు సకాలంలో జీతాలు అందిస్తున్నామన్నారు.

ఉపకులపతిగా నియమితులైన కొన్ని నెలల్లోనే ఆల్దాస్ జానయ్య విశ్వవిద్యాలయ అభివృద్ధికి అనేక చర్యలు చేపట్టారని స్థానిక శాసనసభ్యులు టి.ప్రకాష్‌గౌడ్ అభినందించారు. సవాళ్లను అధిగ మిస్తూ విశ్వవిద్యాలయానికి మంచి పేరు తీసుకు రావాలని సూచించారు.

## ఆందోళన కలిగిస్తున్న ట్రంప్ నిర్ణయాలు

(మొదటి తరువాయి)

ఆగిపోయినవారు దీనిని ఎంచుకోవచ్చు. కొవిడ్ తర్వాత చాలామంది ఉద్యోగులు రిమోట్ విధానంలో పని చేస్తున్నారు. తాజాగా వారు వారానికి ఐదు రోజులు ఆఫీసులకు రావాలని ట్రంప్ సర్కారు తేల్చిచెప్పింది. ఈ కార్యాలయాల్లో విధులకు హాజరుకావడం ఇష్టం లేని ఉద్యోగులు దీనిని ఎంచుకోవచ్చని చెబుతున్నారు. సుమారు 10-15శాతం మంది దీనిని ఎంచుకోవచ్చని భావిస్తున్నారు. ఇది విజయవంతంగా అమలైతే అమెరికా ప్రభుత్వ ఖర్చులు ఏటా 100 బిలియన్ డాలర్ల వరకు తగ్గవచ్చని భావిస్తున్నారు. ఓవైపు ఫెడరల్ నిధులు, రుణాలను నిలిపివేసిన వేళ ఈ వార్త బయటకు రావడం చర్చనీయాంశంగా మారింది. చాలా స్థానిక సంస్థల ప్రభుత్వాలు, నాన్ ప్రాఫిట్ సంస్థలపై దీని ప్రభావం ఉండనుంది. గతేడాది చివరికి అమెరికాలో దాదాపు 30 లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నట్లు లెక్కలు చెబుతున్నాయి.

## ఏపీ శకటంకి మూడో స్థానం

(మొదటి తరువాయి)

పరేడ్-2025లోని అత్యుత్తమ కవాతు దళాల, శకటాల ఫలితాలను వెల్లడించింది. త్రివిధ దళాలు, కేంద్ర సాయుధ పోలీసు బలగాలు (సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీస్ ఫోర్సెస్-సీఏపీఎఫ్), ఇతర అనుబంధ బలగాలకు చెందిన కవాతు దళాలతోపాటు రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల(యూటీ), కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వ శాఖలు, డిపార్ట్‌మెంట్‌ల శకటాల ప్రదర్శనను అంచనా వేసేందుకు న్యాయనిర్ణేతలతో కూడిన మూడు ప్యానల్స్‌ను రక్షణ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసింది. ఆయా ప్యానల్స్ అందజేసిన ఫలితాలను రక్షణ శాఖ విడుదల చేసింది. రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల కేటగిరీలో అగ్రగామి శకటాలు 1. ఉత్తరప్రదేశ్ (మహాకుంభ్ 2025 -స్వర్ణిమ్ భారత్ : విరాసత్ అవుర్ వికాస్) 2. త్రిపుర (ఇటర్నల్ రివరెన్స్ : త్రిపురలో 14 దేవీ దేవతల ఆరాధన- ఖర్చీ పూజ) 3. ఆంధ్రప్రదేశ్ (ఏటికొప్పాక బొమ్మలు - పర్యావరణ అనుకూల చెక్క బొమ్మలు) సర్వీసెస్ కేటగిరీలో అత్యుత్తమ మార్చింగ్ కంటింజెంట్ - జమ్మూ, కాశ్మీర్ రైఫిల్స్ కంటింజెంట్, సీఏపీఎఫ్, ఇతర సహాయక బలగాలలో అత్యుత్తమ మార్చింగ్ కంటింజెంట్ %-% ఢిల్లీ పోలీస్ మార్చింగ్ కంటింజెంట్ నిలిచాయి.

## 31 నుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు

(మొదటి తరువాయి)

తొలిరోజు శుక్రవారం పార్లమెంట్ ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగిస్తారు. పార్లమెంట్ సమావేశాలు రెండు విడతల్లో జరగనున్నాయి. తొలి విడత సమావేశాలు 31 నుంచి ఫిబ్రవరి 13 వరకు జరుగుతాయి. రెండో విడత సమావేశాలు మార్చి 10న మొదలై.. ఏప్రిల్ 4 వరకు జరుగుతాయి. ఈ మేరకు పార్లమెంటరీ బులిటెన్ విడుదలైంది. ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి 1న లోక్‌సభలో కేంద్ర బడ్జెట్-2025ను ప్రవేశపెడతారు. అదేరోజు ఆర్థిక సర్వేను ప్రవేశపెడతారు. అంతకుముందు రోజు రాష్ట్రపతి ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగిస్తారు. పార్లమెంట్ సమావేశాలకు ముందురోజు ఈ నెల 30న ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసిందని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాలశాఖ మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు. రాబోయే సమావేశాల్లో సభను సజావుగా నిర్వహించేందుకు అన్ని పార్టీలూ సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా గతంలో సమావేశాలు జరిగిన తీరును ప్రస్తావించారు. రెండు సెషన్లలో పార్లమెంట్ సమావేశాల్లో గందరగోళం నెలకొంది. దాంతో పార్లమెంట్ ప్రతిష్ట దెబ్బతిందని, ఈ సమావేశాల్లోనైనా ప్రతిపక్ష నాయకులు, ఇతర ఎంపిలు చర్చల్లో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ప్రతిపక్షం సహకరిస్తేనే పార్లమెంట్ పని చేయడంతోపాటు చర్చలు జరుగుతాయన్నారు. ఈసారి కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ సమతుల్య బ్జడెట్‌ను ప్రవేశపెడతారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అధికార పక్షమే పార్లమెంట్‌ను స్తంభింపజేస్తూ? మంత్రి సుద్దులు చెబుతున్నారని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి.

## టెన్త్ విద్యార్థులకు స్నాక్స్

(మొదటి తరువాయి)

పాఠశాలతోపాటు మోడల్ స్కూళ్లలో చదివే పదో తరగతి విద్యార్థులకు సాయంత్రం స్నాక్స్ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ సంచాలకులు ఈవి నరసింహారెడ్డి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. వచ్చేనెల ఒకటో తేదీ నుంచి మార్చి 20 వరకు 38 రోజులపాటు విద్యార్థులకు స్నాక్స్ అందిస్తామని తెలిపారు. ఒక్కో విద్యార్థికి రూ.15 చొప్పున చెల్లిస్తామని పేర్కొన్నారు. ఉడకబెట్టిన పెసర్లు, పల్లి బెల్లం, మిల్లెట్ బిస్కెట్లు, ఉడకబెట్టిన బొబ్బర్లు, ఉల్లిగడ్డ పకోడి, ఉడకబెట్టిన శనగలు ఇవ్వాలని కోరారు. మధ్యాహ్న భోజన పథకం ఏజెన్సీలు, జిల్లా విద్యాశాఖ అధికారులు (డీఈవో) తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.

## దేశానికే ఆదర్శంగా నిలిచిన తెలంగాణ

(మొదటి తరువాయి)

నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ స్థాయిలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సర్వేపై ప్రశంసలు అందుతున్నాయని చెప్పారు. సమగ్ర కుటుంబ సర్వే విజయవంతంగా నిర్వహిం చిన అధికారులు, ఉద్యోగులను ఈ సందర్భం గా ముఖ్యమంత్రి అభినందించారు. ఈ కులగణన ప్రక్రియ సామాజిక సాధికారతతో పాటు, భవిష్యత్తులో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, బలహీన వర్గాలందరి అభ్యున్నతికి ఉపయోగ పడుతుందని సీఎం చెప్పారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం ఈ కుల గణన సర్వేను చేపట్టి చిత్తశుద్ధిని చాటుకుందని చెప్పారు. ప్రభుత్వ ం ఏర్పాటు చేసిన బీసీ డెడికేటేడ్ కమిషన్‌కు ఈ గణాంకాలు ఉపయోగపడుతాయన్నారు. సర్వే డేటా ఎంట్రీ పూర్తయిందనీ, ఒకట్రెండు రోజుల్లో ముసాయిదా నివేదికను సమర్పిస్తామని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. దాదాపు 96 శాతానికిపైగా కుటుంబాల వివరాల డేటా ఎంట్రీని పూర్తి చేసినట్టు తెలిపారు. కొన్ని చోట్ల కుటుంబా లు సర్వేకు నిరాకరించటం, కొన్ని ఇండ్లకు తాళాలు ఉండటం, కొన్ని కుటుంబాలు అందుబాటులో లేకపోవటం తదితర కారణాలతో కొన్ని కుటుంబాలు సర్వేలో పాలుపంచుకోలేదని అధికారులు ఈ సందర్భంగా వివరించారు. ఫిబ్రవరి 2వ తేదీలోగా క్యాబినెట్ సబ్ కమిటీకి తుది నివేదికను అందజేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. నవంబర్ 6న రాష్ట్రంలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే (సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల సర్వే 2024) మొదలైంది. అన్ని జిల్లాల్లో డిసెంబర్ మొదటి వారంలో సర్వే పూర్తయింది. ప్రణాళిక విభాగం ఆధ్వర్యంలో చేపట్టిన ఈ ఇంటింటి సర్వే మహా యజ్ఞంలో ఎన్యుమ రేటర్లు, సూపర్‌వైజర్లు, డేటా ఎంట్రీ ఆపరేట ర్లు దాదాపు లక్ష మందికిపైగా ఉద్యోగులు పాలుపంచుకున్నారు. రాష్ట్రంలో ని దాదాపు 1.16 కోట్ల కుటుంబాలను సర్వేకు గుర్తించిది. ఎన్యుమరేటర్లను ఇంటింటికీ పంపించి వివరాలను సేకరించింది. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్కమార్క, మంత్రులు దామోదర రాజనర్సింహ, ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు కే.కేశవరావు, మాజీ మంత్రి జానారెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, వివిధ విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## మోగిన ఎన్నికల నగారా

(మొదటి తరువాయి)

తెలంగాణలో రెండు ఉపాధ్యాయ, ఒక పట్టభద్రుల స్థానానికి ఎన్నికలు జరగనున్నాయి. వరంగల్, ఖమ్మం నల్లగొండ ఉపాధ్యాయ స్థానానికి, మెదక్-నిజామాబాద్, ఆదిలాబాద్ - కరీంనగర్ ఉపాధ్యాయ స్థానానికి, మెదక్ -నిజామాబాద్ - ఆదిలాబాద్ - కరీంనగర్ పట్టభద్రుల స్థానానికి ఎన్నికలు నిర్వహించనున్నారు. ఇక ఈ జిల్లాల్లో తక్షణమే ఎన్నికల కోడ్ అమల్లోకి రానుంది. మెదక్ -నిజామాబాద్- ఆదిలాబాద్ - కరీంనగర్ గ్రాడ్యుయేట్ స్థానం నుంచి ప్రస్తుతం జీవన్ రెడ్డి(కాంగ్రెస్) కొనసాగుతున్నారు. మెదక్ - నిజామాబాద్ - ఆదిలాబాద్ - కరీంనగర్ టీచర్ స్థానం నుంచి కూర రఘోత్తం రెడ్డి, వరంగల్ - ఖమ్మం - నల్లగొండ ఉపాధ్యాయ స్థానం నుంచి అలుగుబెల్లి నర్సి రెడ్డి కొనసాగుతున్నారు. ఈ ముగ్గురి పదవీకాలం మార్చి 29వ తేదీతో ముగియనుంది. ఎన్నికల షెడ్యూల్ ఇలా ఉంది. నోటిఫికేషన్ విడుదల ఫిబ్రవరి 3న వెలుబనుండగా, నామినేషన్ల దాఖలుకు చివరి తేదీ ఫిబ్రవరి 10, నామినేషన్ల పరిశీలన ఫిబ్రవరి 11, నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేదీ ఫిబ్రవరి 13 వరకు ఉంటుంది. పోలింగ్ ఫిబ్రవరి 27 (ఉదయం 8 నుంచి సాయంత్రం 4 వరకు) జరుగుతాయి. ఓట్లను మార్చి 3వ తేదీని లెక్కించి విజేతలను ప్రకటిస్తారు.

## సంపాదకీయం

# జవాబుదారీతనం లేని పాలక,ప్రతిపక్షాలు !

పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ఈ నెల చివర్లో ప్రారంభమవుతున్న వేళ కొత్తగా ఆశలు చిగురిస్తున్నా.. అందుకు అనుగుణంగా ప్రభుత్వ నిర్ణయాలు ఉంటాయని భావించాల్సిన అవసరం లేదు. ఎందుకంటే గత పదేళ్ల కాలంలో బడ్జెట్ సమావేశాల ద్వారా ఎలాంటి అద్భుతాలను చూడలేదు. ప్రజలు రక్తమాంసాలు ధారపోసి కడుతున్న పన్నులతో పాలకులు జలసాలు చేస్తున్నారు. ఫస్ట్‌క్లాస్ రైళ్లల్లో, విమానాల్లో తిరుగుతున్నారు. అందమైన భవంతుల్లో ఉంటున్నారు. తమ అవసరాలకు లెక్కకు మిక్కిలి ఖర్చు పెట్టుకుంటు న్నారు, తమకు అవసరమైన మేరకు జీతాలు పెంచేసుకుంటున్నారు. పెన్షన్లు పొందుతున్నారు. కానీ వీరంతా దేశం కోసం, ప్రజల కోసం ఏనాడూ ఆలోచించడం లేదు. ఒక్క సమస్యపైనా చర్చించడం లేదు. బడ్జెట్‌లో గొప్పగా కేటాయింపుల పేరుతో నిర్మలమ్మ విన్యాసాలు చూస్తూనే ఉన్నాం. ఉద్యోగాలు రావడంలేదు. ధరలు తగ్గడంలేదు. ఇన్‌కమ్ ట్యాక్స్ తిప్పలూ తగ్గడం లేదు. ఈ క్రమంలో బడ్జెట్ కొత్తగా ఉంటుందని ఎవరైనా భావించినా, ఊహించినా భంగపాటు తప్పదు. ఈ నెల 31న మొదలయ్యే తొలి విడత సమావేశాలు ఫిబ్రవరి 13 వరకు కొనసాగుతాయి. రెండవ విడత సమావేశాలు నెల రోజుల తర్వాత మార్చి 10 మొదలై ఏప్రిల్ 4 వరకు కొనసాగుతాయి. గురువారం అంటే 30న అకిలపక్ష భేటీ యథావిధిగా ఉంటుంది. ఫలానా సమస్యలపై చర్చించాలని విపక్షాలు, సమావేశాలు సజావుగా సాగేలా చూడాలని ప్రభుత్వం కోరడం ఏటా జరుగుతున్న తంతు కావడం విశేషం. అందువల్ల మనం అద్భుతాలు సృష్టిస్తారని అనుకోవడానికి లేదు. ప్రధానంగా విపక్షం కూడా పెద్దగా సీరియస్‌గా ఉండడం లేదు. వారికి పదవులు, గద్దెనెక్కే వ్యూహాలపై ఉన్న ధ్యాస, ఆలోచన ప్రజల సమస్యలపై ఉండడం లేదు. అందుకే చిన్నచిన్న సమస్యలను పెద్దవిగా చూపుతూ ఆందోళనలుచేయడం, వాకౌట్లు చేయడం, సమావేశాలను వాయిదా వేయించడం వంటి విన్యాసాలతో సరిపుచ్చుతున్నారు. ఇకపోతే తొలివిడత సమావేశాలు ప్రారంభం రోజున అంటే 31న రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఉభయ సభల సంయుక్త సమావేశాన్ని ఉద్దేశించి ప్రసగిస్తారు. ఇదికూడా ఆనవాయితీగా వస్తున్న ఆచారం. మర్నాడు, ఫిబ్రవరి 1న ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ 2025- 26 కు వార్షిక బడ్జెట్ ను పార్లమెంటులో ప్రవేశపెడతారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ను ప్రవేశ పెట్టడం ఒక విశేషం అయితే, ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలో ఎన్‌డిఎ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రవేశపెడుతున్న పూర్తి స్థాయి తొలి బడ్జెట్ కావడం మరో విశేషంగా చూడాలి. ఇవన్నీ కూడా యాంత్రికంగా సాగుతున్న తంతుగానే చూడాలి. వీరు బడ్జెట్ ప్రవేశ పెట్టడం, బాగుందని చంకలు గుద్దుకోవడం, బాగోలేదని విపక్షాలు విమర్శించడం కూడా యథాలాపంగా జరిగిపోతూ ఉంటుంది. అందుకే పార్లమెంట్ సమావేశాల పట్ల రాజకీయ వర్గాల్లోనే కాకుండా, సామాన్యులలో కూడా ఏయేటికాయేడు ఆసక్తి సన్నగిల్లుతోంది. ప్రజా సమస్యలు, ప్రభుత్వ విధానాలను చర్చించి, పరిష్కార మార్గాలు చూపించవలసిన పార్లమెంట్ సమావేశాలు మొక్కుబడిగా సాగుతున్న తీరు ఆందోళన కలిగిస్తోంది. ప్రజాస్వామ్యానికి దేవాలయం లాంటిదని పార్లమెంట్ గురించి గొప్పలు చెబుతున్న నేతలు కావచ్చు, అధికార ప్రతిపక్షాలు రెండూ కూడా పార్లమెంట్‌కు తగిన గౌరవం ఇవ్వడం లేదు. ఏదో మొక్కుబడి తంతుగా, సమావేశాలు నిర్వహించడమే కానీ, పద్ధతిగా, ప్రజాస్వామ్య బద్ధంగా సభను నిర్వహించాలనే ఆలోచన, ఇరుపక్షాల్లోనూ కనిపించడం లేదు. అందుకే బడ్జెట్ సమావేశాలే కాదు..ఎప్పుడు సమావేశాలు జరిగినా మమ అనిపించేస్తున్నారు. గత శీతాకా పార్లమెంట్ సమావేశాలు కూడా ఇలాగే ముగించేశారు. అంబేద్కర్‌న అమిత్ షా అవమానించాలన్న నెపంతో కాంగ్రెస్ నానా యాగీ చేసిన సంగతి దేశం మరచిపోలేదు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు, ప్రారంభమవుతున్నాయని అంటే, సమావేశాల్లో ఏయే అంశాలు చర్చకు వస్తాయి, ప్రజాసమస్యలు ఏ మేరకు చర్చకు వస్తాయి, అనే చర్చ ఒకప్పుడు జరిగేది. అధికార పార్టీ ఒళ్లు దగ్గర పెట్టుకుని ఉండేది. ప్రతిపక్షం కూడా ప్రభుత్వాన్ని నిలదీసేందుకు సిద్దం అయి వచ్చేది. ఇప్పుడా శ్రమ ఇరువర్గాలకు లేకుండా పోయింది. బడ్జెట్ సమావేశాలు అనగానే ధరలు తగ్గిస్తారా, పెంట్రోల్‌పై సుంకాలు ఎత్తేస్తారా, ఇనకమ్ ట్యాక్స్ స్లాబులు తగ్గుతాయా అని చూస్తుంటారు. కానీ ఇవేవీ పట్టడం లేదు. అంతెందుకు ఇవన్నీ చర్చించడానికి అసలు పార్లమెంట్ సమావేశాలు సజావుగా సాగుతాయా అన్నదే అనుమానం. ఎందుకంటే విపక్షాలు ఏదో ఒక గొడవను ముందుకు తీసుకుని వచ్చి బాయ్‌కాట్ చేయడం అలవాటు చేసుకున్నాయి. స్వాతంత్ర్యం వచ్చిన తరవాత నుంచి ఏమో గానీ మన్మోమన్ నాటి నుంచి నేటి మోడీ వరకు పార్లమెంట్ సమావేశాలు, దేశంలో రాజకీయాలు దిగజారయని చెప్పడానికి సంకోచించాల్సిన పనిలేదు. సమావేశాలు జరిగినప్పుడల్లా ప్రజాధనం వృథా కావడం మినహా మరో ప్రయోజనం కానరావడం లేదు. దిగజారుతున్న పార్లమెంట్' ప్రమాణాలకు గత పార్లమెంట్ సమావేశాలన్నీ కళ్లకు కట్టాయి. అందుకే ఇప్పుడు బడ్జెట్ సమావేశాల్లో ఏదో పొడుస్తారని అనుకోవడానికి లేదు. పార్లమెంట్ సమావేశాల సమయం వృథా కారణంగా కోట్ల రూపాయల ప్రజాధనం వృథా అవుతోంది. దీనికి పార్లమెంట్ సభ్యులు సమాధానం చెప్పాలి. ప్రజలకు జవాబుదారీతనం లేని ప్రజాస్వామ్యం అవసరమా అన్న చ ర్చ చేయాలి. పార్లమెంట్ సభ్యులను రీకాల్ చేయగలిగేలా రాజ్యాంగం ఉండాలి. ప్రజా ధనం వృథా చేయడం, వరుసగా కొందరే పార్లమెంట్ సభ్యులుగా ఎన్నిక కావడం వంటివన్నీ పోయినప్పుడే మన దేశం బాగుపడగలదు.

# తొక్కిసలాట మరణాలకు కారణాలు ఏమిటి?



ఈ మధ్య ఒక పత్రికలో 'దేవుడి అరెస్టు' అని ఒక మాట చదివి మొదటి క్షణంలో ఆశ్చర్యపోయాను. రెండో క్షణంలో, అంతాశ్చర్యం ఎందుకూ? అంతే మరి, అనుకున్నాను. తన గురించి, మానవులు అలా ఎందుకు అనుకుంటారో దేవుడికి తెలీదా? వైకుంఠంలో నించి కిందకి చూడడా? 'వైకుంఠం! వైకుంఠం!' అనుకుంటూ ఎన్నెన్ని దండుల దండుల మానవులు ఆ వైకుంఠం గుడికి వస్తున్నారో, ఇంకా ఇంకా రావాలనుకుంటున్నారో, దేవుడు చూడడా? అందరూ పచ్చి భక్తులు! పండు భక్తులు! ఆడా, మొగా! సుఖంగా ఇళ్ళల్లో ఉండకుండా వైకుంఠం కోసమే, అందులో ఉన్న దేవుడి దర్శనం కోసమే బయల్దేరి, దారిలో తోటి భక్త జనం వత్తిళ్ళతో కాళ్ళు కదలక, ఎలాగో భక్తి గీతాలతో దేహాల్ని ఈడ్చుకుంటూ ముందుకే, దేవుడి కోసమే వస్తున్నారు కదా? ఆ భక్తులు కనపడడం లేదా దేవుడికి?దేవుడికి ముందుగా కనబడేది, సాధారణ భక్తులు కాదు. వి.ఐ.పి, వి.వి.ఐ.పి భక్తులు! అంటే వెరీ వెరీ ఇంపార్టెంట్ పర్సన్స్! అలాంటి వారెవరంటే: రాష్ట్రపతులు, ప్రధానమంత్రులు, గవర్నర్లు, ముఖ్యమంత్రులు, పెద్ద పెద్ద కోర్టుల జడ్జీలు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, వాళ్ళ కుటుంబాలూ, బంధుమిత్రులూ, అనుచరులూ, వగైరాలు! వీళ్ళందరూ ప్రత్యేక దర్శనాలకు అర్హులు. స్వామివారు, వీరిని ప్రత్యేక అతిథులుగా, ఆత్మీయ అతిథులుగా, ముఖ్య అతిథులుగా భావించి, దర్శన భాగ్యం కలిగిస్తారు. ఉన్నత హోదాల్లో లేని లక్షలాది సాధారణ భక్తులు మాత్రం క్యూలలో గంటల తరబడి నిలబడి వేచి చూడాలి. దేవుడి ముందు అందరూ సమానమే అంటారు గానీ, అది నిజం కాదు. కొందరు ఎక్కువ సమానులు, కొందరు తక్కువ సమానులు. 300 రూపాయల టిక్కెట్లు కొని ప్రత్యేక దర్శనం పొందేవారూ, 10 వేల రూపాయల టిక్కెట్లు కొని ప్రత్యేక దర్శనం పొందేవారూ, ఏ డబ్బూ లేకపోయినా, మంత్రుల, ఎమ్మెల్యేల సిఫార్సుల ఉత్తరాలతో, ప్రత్యేక దర్శనం పొందేవారూ%-% ఇలా భక్తుల్లో వర్గాలు! విశేషం ఏమిటంటే, ఇక్కడ కుల వివక్ష లేదు. వర్గ వివక్షే! డబ్బున్నవాడికే ప్రత్యేక దైవ దర్శన భాగ్యం! భక్తిలో డబ్బు పాత్ర గురించి రమణ మహర్షి చెప్పిన అద్వైత వేదాంతానికి లొంగిపోక ముందు, చలం రాసిన చక్కని మాటలు చూడండి! "...మీ దేవుడు మీ డబ్బుకి దాసుడు. మీ నంగి పూజలకీ, స్వార్థ ప్రార్థనలకీ వశ్యుడు. దొంగ భక్త పరాధీనుడు." (శ్రీశ్రీ 'మహా ప్రస్థానానికి 17-7-%1940న చలం రాసిన యోగ్యతాపత్రం). అలాగే, ఒకప్పుడు కమ్యూనిస్టు కవిగా పేరొందిన గజ్జెల మల్లారెడ్డి అనే ఆయన కూడా, చక్కటి భావాన్ని కవితాత్మకంగా చెప్పాడు: "తెలుగునాట భక్తి రసం, తెప్పలుగా పారుతోంది! డ్రైనేజీ స్కీములేక, డేంజర్‌గా మారుతోంది!" (ఇంత గొప్ప కవిత్వం రాసినాయన కూడా, తర్వాత కాలంలో, ఆ డేంజర్‌లోనే పడ్డారని విన్నాను!) ఇటీవలి వైకుంఠ ఏకాదశి సందర్భంగా, వేలాది మంది భక్తులు వైకుంఠ ద్వారం దగ్గిర చేరారు. హఠాత్తుగా జరిగిన తొక్కిసలాటలో ఆరుగురు స్త్రీలు నేలకూలి ప్రాణాలు వదిలేశారు! ఆరుగురిలోగానీ, ఆ వేలమందిలో గానీ, హైకోర్టు జడ్జీలో, మంత్రులో, మరో రకం వి.ఐ.పీలో లేరు సుమా! (ఎందుకు లేరు? వాళ్ళూ ఉండాలి%-%అని కాదు నా ప్రశ్న!) ఎంత విషాదం! దేవుడు చూస్తూవుంటే ఎలా జరిగింది అది? పడిపోయిన భక్తురాళ్ళని దేవుడు చప్పున తన అభయహస్తాలతో లేవదియ్యలేడా? భక్తులు విశ్రాంతుల కోసం నడకలు ఆపి పడుకున్నారు నేల మీద%-% అనుకున్నాడా దేవుడు? వాళ్ళు పోతున్నారని గ్రహించి, అభయ హస్తంతో వాళ్ల కళ్ళు తెరిచేలాగ చెయ్యలేడా? అది నిజం కాదు, అన్నీ చెయ్యగలడు! దేవుడు పరమ శక్తిమంతుడు కదా? మరి, ప్రాణాలు పోతుంటే, ఆ ప్రాణాల్ని పట్టి వెనక్కి విసిరికొట్టలేడా? ఆరు కుటుంబాల తల్లుల, భార్యల, మరణాలా? ఏమైపోవాలి ఆ కుటుంబాలు? బిడ్డలేమవుతారు? సామరస్యంగా గడిపే దాంపత్యాలైతే, ఆ భర్తలేమవుతారు? దేవుడికి దైవత్వం ఎక్కడుంది? ఆ ఆరు మరణాలేనా? దాదాపు నలభైమంది భక్తులకు గాయాలట! దేవుడు అభయ హస్తం చాచితే, ఆ భక్తులు ఆస్పత్రి మొహం చూడవలసి ఉండేదా? ఏమిటిది? తనని చూడాలని చచ్చిపోడానికి కూడా సిద్ధపడతారు మనుషులు %-%అని తెలియడం లేదా? ఇది తెలిసే, వాళ్ళని రక్షించకుండా వదిలేశాడా? రాగానే పాదాభివందనాలు చేస్తారని కాళ్ళు చాచుకుని కూర్చున్నాడా? భక్తులకు, ఇళ్ళ నించీ బయల్దేరినప్పుడే తెలుస్తుంది, కిక్కిరిసే జనాల గుంపులోకి దూరబోతున్నామని! కించిత్తు జంకులేదు. చావకుండా ఉన్న జనాలూ, ఇళ్ళల్లోనే ఉన్న జనాలూ, ఏం చెప్పుకుంటున్నారో దేవుడికి తెలుసా? 'చచ్చిపోయిన వాళ్ళు అదృష్టవంతులు! ఎంత అదృష్టం ఉంటే, వైకుంఠ ద్వారం ముందు ప్రాణాలు వొదులుతారు!' అని. ఇంతకీ, ఈ తొక్కిసలాటలో జరిగిన మరణాలకు కారణం ఎవరు? తోసుకొచ్చిన భక్తులా? వారికి అలాంటి నమ్మకం కలిగించిన దేవుడా? దీనికి జవాబు, ఇంకో సినిమా తొక్కిసలాట సంఘటన గురించి చెప్పుకున్నాక ఆలోచిద్దాం! ఆ మధ్య ఎర్ర చందనం దొంగల నాయకుణ్ణి హీరోగా చూపిన ఒక సినిమా చూడడానికి, ఆ హీరో అభిమానులు వేల సంఖ్యలో, ఒక సినిమా హాలుకి ఎగబడి పోయారు. ఆ సినిమాకి, ఆ సమయానికి, ఆ హీరో కూడా వస్తున్నాడనీ, సినిమా హాలుకి దగ్గిర్లోనే ఉన్నాడని తెలిసి, జనాలు గుంపులు గుంపులుగా తోసుకువెళ్ళారు. జనంలో తోపులాట! కదల్లేక కిక్కిరిసిన గుంపులు! ఒక తల్లి మరణం! పిల్లవాడికి ప్రాణాపాయం! కొందరికి గాయాలు! ఆ కిక్కిరిసిన గుంపుల్లో ఉన్న ప్రతీ ఒక్కరూ ఎలాంటి వారనుకోవాలి? నేలమీద ఒక మనిషి పడివుంటే, ఆమెని లేవదీసే గుణం లేకపోయినా, ఆమె మీద చెప్పులతో, బూట్లతో, తొక్కుకుంటూ వెళ్ళకూడదనే బుద్ధి అయినా ఉండదా? పాదాలకు స్పర్శలు లేవా? కాళ్ళు నేలమీద ఉన్నాయో, పడిపోయిన పిల్లవాడి మీద ఉన్నాయో, స్పృహ ఉండదా? తప్పు ఎవరిది? వెంటనే అనిపించేది ఏమిటంటే, ఆ సినిమా జ్వరం పట్టుకున్న జనాల గుంపుల్లో ప్రతీ ఒక్కరిదీ తప్పే అవదా? అసలు ఆ హీరో, మొదటి రోజే, ప్రేక్షకుల మధ్య కూచుని, చూడాల్సిన అవసరమూ, తొందరా ఎందుకు? కావాలంటే, విడుదలకు ముందు చూసుకోలేడా? ఎందుకంటే, ఆ సినిమా గురించి, అంతకు ముందుదాకా, ప్రీ%-%రిలీజు ఫంక్షన్ల పేరుతో, అనేక నగరాల్లో, జరిపిన బహిరంగ సభల ప్రచారాలు సరిపోవు. సినిమా హాల్లోకే హీరో కూడా వస్తున్నాడంటే, ఆ ప్రచారం తారాస్థాయికి ఎగిరి, తర్వాత ఒకటి రెండు రోజుల్లో, వేలల్లో, లక్షల్లో జనాలు ఆ సినిమాని చూస్తే, కోట్లలో కలెక్షన్లు వచ్చిపడతాయి. పెట్టిన పెట్టుబడికి మించి వంద రెట్లలో, వేల రెట్లలో లాభాలే లాభాలు! పెట్టుబడికి అసలు జరగాల్సింది లాభాల ప్రవాహం! కాబట్టి, ఈ తొక్కిసలాట మరణాలకి సినిమా పెట్టుబడికి ఉన్న లాభాల రంధే కారణం! అలాగే, వైకుంఠ ద్వార దర్శనం దగ్గిర తొక్కిసలాటకి కూడా భక్తిపేరుతో, ఆ దేవుణ్ణి పెట్టుబడిగా పెట్టి, ప్రభుత్వాలు నడిపే వ్యాపారమే కారణం! మొత్తం మీద, సినిమా తొక్కిసలాటకైనా, భక్తి తొక్కిసలాటకైనా, పెట్టుబడి అనేదే మూల కారణం!

# కాలచక్రంలో ఢిల్లీ రాజకీయాలు




కాలం ఎంత వేగంగా మారుతోంది! గత అయిదేళ్లతో పోలిస్తే ఇప్పుడు దేశ రాజకీయ, సామాజిక పరిస్థితుల్లో తీవ్ర మార్పులు వచ్చినట్లు కనపడుతోంది. 2014, 2019 సార్వత్రక ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ లోక్‌సభలో అత్యధిక స్థానాలు సాధించింది. అయినప్పటికీ దేశంలో ప్రత్యామ్నాయ శక్తులు బలంగా ఉండేవి. విచిత్రమేమంటే 2024 సార్వత్రక ఎన్నికల్లో బీజేపీ కేవలం 240 సీట్లు సాధించి సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటు చేయాల్సి వచ్చినా, ప్రత్యామ్నాయ శక్తులు రోజురోజుకూ బలహీనపడుతున్నాయి. అయిదేళ్ల క్రితం 2020 జనవరిలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పౌరసత్వ చట్టంపై భారతీయ జనతా పార్టీని అత్యంత పదునైన భాషలో విమర్శించారు. భారత రాజ్యాంగ పీఠికలో ఏమి రాశారో చదివి మరీ వినిపించారు. ఆ రోజుల్లో కాంగ్రెస్ కూడా అంత బలంగా మాట్లాడేది కాదు. బీఆర్ఎస్ మాత్రమే కాదు, దేశంలో ప్రాంతీయ పార్టీలు ఎంతో కొంత బలంగా ఉన్నకాలమది. బీజేపీని ప్రాంతీయ పార్టీలే అడ్డుకుంటాయని, బీజేపీని ఎదుర్కోవడంలో కాంగ్రెస్ విఫలమవుతోందని విమర్శలు తలెత్తుతున్న రోజులవి. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఒడిషా, జార?ండ్, మహారాష్ట్ర, హర్యానా, పంజాబ్, ఢిల్లీ తదితర రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీలు బలంగా కనిపించేవి.ఈ అయిదేళ్లలో పరిస్థితులు ఎంతో మారిపోయాయి. ఒడిషాలో 24 సంవత్సరాలు అధికారంలో ఉన్న బిజూ జనతాదళ్ అధినేత నవీన్ పట్నాయక్‌ను గద్దె దించి బీజేపీ పూర్తి మెజారిటీతో అధికారాన్ని చేజిక్కించుకుంటుందని ఎవరైనా ఊహించారా? మహారాష్ట్రలో ఒకప్పుడు శివసేనతో పొత్తు కోసం అటల్ బిహారీ వాజపేయి, లాల్ కృష్ణ ఆడ్వాణీ ఎంతగానో ప్రయత్నించి బాల్‌థాకరేను తమ వైపునకు తిప్పుకున్నారు. అదే శివసేన మోదీకి ఎదురు తిరిగి కాంగ్రెస్, ఎన్‌సీపీతో కలిసి 2019లో ప్రభుత్వం ఏర్పాటుచేసింది. అప్పుడు బీజేపీకి మహారాష్ట్రలోని 280 సీట్లలో కేవలం 105 సీట్లే దక్కాయి. అయినప్పటికీ శివసేన, ఎన్‌సీపీలను బీజేపీ చీల్చి ఆ ప్రభుత్వాన్ని పడగొట్టి, శివసేన చీలికవర్గం నేత ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలో ప్రభుత్వం ఏర్పాటుకు దోహదం చేసింది. గత ఏడాది ఎన్నికల్లో బీజేపీ స్వయంగా అత్యధిక సీట్లు సాధించి ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని, చీలిపోయిన ఎన్‌సీపీ, శివసేన పార్టీలు బీజేపీ పంచన చేరతాయని ఎవరు ఊహించారు? హరియాణాలో 2019లో ప్రాంతీయ పార్టీతో చేతులు కలిపి అధికారం ఏర్పాటు చేయాల్సి వచ్చిన బీజేపీ గత ఎన్నికల్లో ఘన విజయం సాధిస్తుందని పలువురు రాజకీయ విశ్లేషకులు కూడా అంచనా వేయలేకపోయారు. పంజాబ్‌లో 2019 వరకు అకాలీదళ్ లేకుండా బీజేపీ ఒకనాడు పోటీ చేసే పరిస్థితులు ఉండేవి కావు. వాజపేయి, ఆడ్వాణీ ప్రయత్నాల వల్లే అకాలీదళ్ బీజేపీకి స్నేహహస్తం చాచింది. కాని ఇప్పుడు అకాలీదళ్ అంతరించి పోయే పార్టీల జాబితాలో కలిసిపోయే ప్రమాదంలో పడింది. తెలంగాణలో బీఆర్ఎస్ అధికారం కోల్పోయి, లోక్ సభలో ఒక్క సీటు కూడా సాధించలేని దుస్థితిలో పడుతుందని, తన పార్టీని జాతీయ పార్టీగా మార్చాలని కలలు కన్న కేసీఆర్ ఫాం హౌజ్‌కు పరిమితమవుతారని, ఆయన పిల్లలు అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటారని ఆ పార్టీ నేతలు కలలో కూడా ఊహించి ఉండరు. ఒకప్పుడు 22 మంది ఎంపీలను, 151 ఎమ్మెల్యేలను గెలిపించుకున్న వైసీపీ ఆంధ్రప్రదేశ్‌లో స్వయంకృతాపరాధాల వల్ల చిత్తుగా ఓడిపోయి మనుగడ కోసం పోరావలసి వస్తుందని, జగన్ కుడిభుజంగా గుర్తింపు పొందిన విజయసాయిరెడ్డి కూడా రాజకీయ సన్యాసం చేస్తారని ఆ పార్టీ నేతల్లో ఎవరు ఊహించారు? ఈ నేపథ్యంలో ఢిల్లీలో 2013 నుంచీ ముఖ్యమంత్రిగా ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ భవిష్యత్ ఏమిటి అన్న విషయం గతంలో ఏనాడు లేని విధంగా చర్చ జరుగుతోంది. పశ్చిమబెంగాల్ సీఎం మమతా బెనర్జీ తర్వాత బీజేపీని ఒంటరిగా ఢీకొంటున్న నేత అరవింద్ కేజ్రీవాల్. 2019లో జరిగిన సార్వత్రక ఎన్నికల్లో ఢిల్లీలో బీజేపీ మొత్తం ఏడు లోక్‌సభ సీట్లు దక్కించుకున్నా, ఆరునెలల తర్వాత 2020లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీకి పూర్తి మెజారిటీ తెచ్చిపెట్టిన నేత కేజ్రీవాల్.

# పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ గారికి ఘనంగా సన్మానం





**ప్రజా స్వేచ్ఛ ఎల్బీనగర్**
MRPS వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ గారికి పద్మశ్రీ అవార్డ్ గ్రహీత ఇవ్వడం వలన మర్యాదపూర్వకంగా కలిసి అభినందలు తెలియజేసిన హయత్ నగర్ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కర్ర ప్రవీణ్ కుమార్ గారు మరియు ఆర్కే నగర్ మాదిగ ఉప కులాల పెద్దలు అనంతరం వారు మాట్లాడుతూ ఫిబ్రవరి 7 తారీఖు నాడు లక్షల డప్పులు వెలగొంతుల కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి మా తరఫున 100 డప్పుల తో మా వంతు మేము ముందుకొచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి కృషి చేస్తామని హయత్ నగర్ మండలంలో ఉన్న ప్రతి గ్రామములో వారు కూడా ఊరు ఊరు నా డప్పులు తీసుకొని సుప్రీంకోర్టు తీర్మానాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించాల్సిందిగా మందకృష్ణ అన్నగారు చేపట్టిన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు ఉద్యమ వందనాలతో నీ కర్ర ప్రవీణ్ కుమార్

# బండ రామేశ్వర్ పల్లి లో మాఘ అమావాస్య జాతర



**ప్రజా స్వేచ్ఛ జనవరి 29.కామారెడ్డి జిల్లా ప్రతినిధి :**
కామారెడ్డి జిల్లా పాల్వంచ మండలం బండ రామేశ్వర్ పల్లి గ్రామంలో శ్రీ పార్వతి రాజ రాజేశ్వర స్వయంభు క్షేత్ర ఆలయం వద్ద బుధవారం నాడు జరిగే జాతరాకు ముస్తాబైంది. ప్రతి ఏటా మాఘమా మవాస్య సందర్భంగా ఇక్కడ జాతర నిర్వహించ డం ఆనవాయితీగా వస్తుంది. కోరిన కోర్కెలు తీర్చే ప్రజల ఆరాధ్య దైవంగా భావించే కలియుగ భగ వానుడు పార్వతి పరమేశ్వరుడు శివుడును భక్తులు స్వామి వారిని దర్శించుకుంటారు. ఈ పండగను కన్నుల పండువగా నిర్వ హిస్తారు. మాఘమా మవాస్య సందర్భంగా భక్తులు వాగులో స్నానం చేసి దేవున్ని దర్శించు కుంటే పాపాలు, కష్టాలు తొలగిపోయి మంచి జరు గుతుంద నేది భక్తుల విశ్వాసం. పూర్వకాలం నాటి నుండి మాఘమ అమావాస్య జాతర చాలా బ్రహ్మాండంగా అద్భుతంగా జరుగుతుండేది పెద్దలు చెప్పేవారు అని పూర్వీకుల సంప్రదాయాన్ని గౌరవిస్తూ ఉదయంనుంచి చందన పూజ అభిషేకం మధ్యాహ్నం భోజన కార్యక్రమం ,జాతర మరియు ప్రసాద వితరణ చేశారని తెలిపారు ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు రావుల శ్రీహరి గుప్తా, అధ్యక్షులు గోత్రాల స్వామి, ఉపాధ్యక్షులు రామేల శేఖర్, ప్రధాన కార్యదర్శి సుంకు రమేష్, కార్యవర్గ సభ్యులు దేవాలయ కమిటీ భక్తులు, గ్రామ ప్రజలుమండలంలోని అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## అల్వాల గ్రామంలో సీతారాముల వారి కళ్యాణం లో పాల్గొన్న దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి గారు



**దుబ్బాక: జనవరి 29, ప్రజా స్వేచ్ఛ**
ఈ సందర్భంగా మిరదొడ్డి మండలం రైతులతో కలిసి కూడవెల్లి వాగు మరియు మలంసాగర్ కాలువలను పరిశీలించారు,

– రైతు సోదరులకు నీటిని అందించడానికి కృషి చేస్తున్నానని పంటల కోసం తగు జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు.

– మిరదొడ్డి మండల ప్రజలకు మాఘ అమావాస్య శుభాకాంక్షలు తెలియజేశారు.

– ఆలయ పూజారులు స్వామివారి ప్రసాదం అందజేసి కమిటీ వారు MLA గారిని శాలువాతో సత్కరించారు.

–ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర SC, ST కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, మిరుదొడ్డి మండల BRS నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అమావాస్య తిథినాడు మహా మృత్యుంజయ హోమం నిర్వహించిన ట్రస్ట్ చైర్మన్ కొండపల్లి వాసు

**అనంతగిరి ప్రజా స్వేచ్ఛ**
తెలంగాణ శబరిమల అనంతగిరి అయ్యప్ప స్వామి సన్నిధిలో అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచారసమితి ఆధ్వర్యంలో ప్రతి అమావాస్య తిధినాడు మహా మృత్యుంజయ హోమం నిర్వహించి దిగ్విజయంగా జరిగి శాంతి సౌభాగ్య సుస్థిరత కోసం హోమం జరిగించి అదే రీతిగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో అయ్యప్ప ట్రస్ట్ చైర్మన్ కొండపల్లి వాసు మాట్లాడుతూ, అనంతగిరి మండల పరిధిలో ఉన్న గ్రామాలలో ప్రతి ఒక్కరికి మంచి జరగాలని పూజలు నిర్వహిస్తూ ఉంటామని వారన్నారు,అదే రీతిగా అయ్యప్ప దేవాలయానికి అనంతగిరి మండల ప్రజలు ఏదో ఒక కార్యక్రమం రీతిలో దేవాలయానికి వచ్చి పూజలు




జరిపించుకోవడం నాకు చాలా ఆనందకరంగా ఉందని వారన్నారు అదేవిధంగా ఈ పూజ దీక్షలలో డేగ కొండయ్య అరుణ దంపతులు కలిసి విజయవంతంగా జరుగుటకు వారు కృషి చేసినందుకు వారి దంపతులను ఆనందంతో ఆశీర్వదించడం జరిగిందని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రసార సమితి జిల్లా అధ్యక్షులు అర్వపల్లి సత్యనారాయణ, జిల్లా ఆర్గనైజర్ ప్రసాద్, కోశాధికారి వడ్డేపూడి వీరబాబు, మండల అధ్యక్షులు యరసాని కుమార్, ట్రస్ట్ సభ్యులు కత్రం బాపూజీ రెడ్డి, కక్కిరేణి రామారావు, కక్కిరేణి ప్రభాకర్, ఓరుగంటి రమేష్, పాలిక నరసింహారావు, గాదం శ్రీను, గరిడేపల్లి ఉపేందర్, అన్నదాత కొండపల్లి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

# ఉచిత గర్భకోశ వ్యాధుల చిక్సిత శిబిరం



**ఆలేరు ఆర్సీ, జనవరి 29ప్రజా స్వేచ్ఛ**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం వెల్వర్తి గ్రామంలో జిల్లా పశు గణాభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో పశుసంవర్ధక శాఖ సహకారంతో “ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించడం జరిగింది . 67 పశువులకు గర్భకోశ వ్యాధుల చికిత్స చేయడం జరిగింది. ఈ శిభిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మరియు వ్యాధి బారిన పడకుండా సకాలంలో టీకాలు వేయించుకోవాలని మండల పశువైద్యధికారి డాక్టర్ రామ్మోహన్ రెడ్డి తెలిపారు. అదేవిధంగా పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేయడం జరిగింది.ఎదలో ఉన్న వాటికి కృత్రిమ గర్భధారణ చేశారు. అదేవిధంగా చూడి పరీక్షలు చేయడం జరిగింది. దూడలకు నట్టల నివారణ మందులు వేయడం జరిగింది. రైతులకు కృత్రిమ గర్భధారణ మరియు మేలు జాతి పాడి పశువుల పై అవగాహన కల్పించడం జరిగింది.అదేవిధంగా విటమిన్ ఇంజక్షన్లు ఇవ్వడం జరిగింది. పాల దిగుబడిని పెంచే ఖనిజ లవణ మిశ్రమాలను పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారిణి సంధ్య, గోపాలమిత్ర సూపర్వైజర్ మహేష్,జేవివో వెంకటరమణ , మల్లేశం, ఉపేందర్,ప్రవీణ్ గోపాల మిత్రులు ఉపేందర్ బిక్షం , స్వామి, మల్లేశం రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములకు హద్దు రాళ్లు నిర్ణయించాలి

**–సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య**




**జఫర్గడ్ ప్రతినిధి, జనవరి 29ప్రజా స్వేచ్ఛ**
మండల కేంద్రంలోని, మండలంలోని ప్రభుత్వ భూములకు హద్దు రాళ్లు నిర్ణయించి, ప్రభుత్వ భూములను కాపాడాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో ప్రభుత్వ భూములను హద్దులు నాటి కాపాడాలని ఉప తాసిల్దార్ కు వినతి పత్రం అందజేయడం జరిగింది. మాట్లాడుతూ మండలంలో, మండల కేంద్రంలో అన్యక్రాంతమవుతున్న ప్రభుత్వ భూములు కాపాడాలని సిపిఎం పార్టీ మండల కమిటీ తరపున విజ్ఞప్తి చేశారు. మండలంలోని 22 గ్రామపంచాయతీలో ఉన్నటువంటి ప్రభుత్వ భూములు గుర్తించి హద్దులు నాటాలని రెవెన్యూ వారిని కోరారు. అలాగే ప్రభుత్వ భూములకు ఫినిషింగేసి బోర్డు నాటాలని విజ్ఞప్తి చేశారు. కాపాడని పక్షంలో సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ భూములలో పేదల చేత గుడిసెలు వేసి పేద ప్రజలకు పంచుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గుండెబోయిన రాజు, మండల కమిటీ సభ్యులు కాట సుధాకర్, వడ్లకొండ సుధాకర్ ,యాతం సమ్మయ్య, నాయకులు శంషాద్దీన్, తాళ్ల పెల్లి శ్రీధర్ ,తదితరులు పాల్గొన్నారు.

# విస్తృతస్థాయి సమావేశాన్ని విజయవంతం చేయండి

**–కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ముస్కు శ్రీనివాస్ రెడ్డి**



**అనంతగిరి జనవరి 29 ప్రజా స్వేచ్ఛ**
కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముసుకు శ్రీనివాస్ రెడ్డి ఓ ప్రకటన ద్వారా కోరారు. కోదాడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అధ్యక్షతన సమావేశం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమానికి మండలాల్లో ఉన్న అన్ని గ్రామాల నాయకులు,కార్యకర్తలు మాజీ ప్రజా ప్రతినిధులు సమావేశంలో అధికసంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

# అధైర్య పడొద్దు అండగా ఉంటా

**- ఎమ్మెల్యే తూడి.మేఘ రెడ్డి**




**ప్రజా స్వేచ్ఛ జనవరి 29 పెద్దమందడి ప్రతినిధి**

పెద్దమందడి మండలం, మోజర్ల గ్రామానికి చెందిన గట్టు రవి డ్రైవర్,తేది.28 న, అనారోగ్యంతో మరణించిన విషయం గ్రామ కాంగ్రెస్ నాయకుల ద్వారా తెలుసుకున్న వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే తుడి మేఘరెడ్డి,గట్టు రవి కుటుంబ సభ్యులకు రూ,5,000/- ఆర్థిక సహాయం, గ్రామ కాంగ్రెస్ నాయకుల ద్వారా పంపడం జరిగింది. ఎల్లవేళలా కాంగ్రెస్ పార్టీ గట్టు రవి కుటుంబానికి అండగా ఉంటుందని మనోధైర్యాన్ని ఇవ్వమని గ్రామ కాంగ్రెస్ నాయకుల ద్వారా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కొత్తకాపు రామకృష్ణ రెడ్డి, పెద్దమందడి మండలం మాజీ ఎంపీపీ. టి.రఘు ప్రసాద్, మాజీ సర్పంచ్ గట్టు మన్యం, కొత్త కాపు రగ్మారెడ్డి, సింగం శీను, గట్టు దయాకర్, గట్టు కృష్ణయ్య, గట్టు రామచంద్రి, కురుమూర్తి,కానయాపల్లి కురుమయ్య,గట్టు కొండన్న, గట్టు ఉషణయ్య,గట్టు రాజా రామ్, జంగిడి కురుమయ్య, దాసరి శివ,బి రవిశంకర్, పి.గోకరయ్య,కానాయపల్లి శేఖర్,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.ద

# అత్యంత భక్తిశ్రద్ధలతో మాస శివరాత్రి ప్రత్యేక పూజలు.

**-అన్నపూజ,పలరసాలు, సప్తవర్ణాలతో బోలా శంకరుడికి అభిషేకాలు.**



**ప్రజా స్వేచ్ఛ ప్రతినిధి రాజాపేట,జనవరి 29**

రాజపేట మండల కేంద్రంలోని మహిమాన్విత, అతి పురాతన మైన, కోరిన కోరికలు తీర్చే సకల దేవతా నిలయమైన శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో మాస శివరాత్రి పురస్కరించుకొని మంగళవారం రాత్రి పరమశివుడికి విశేష పూజలు జరిగాయి. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ శాశ్వత గౌరవ అధ్యక్షులు నంగునూరు చంద్రశేఖర్ గుప్త ఆధ్వర్యంలో ఆలయ ట్రస్టు అభివృద్ధి సేవా కమిటీ సభ్యులు పర్యవేక్షణలో దాతల సహకారంతో కార్యక్రమాన్ని నిర్వహించారు. నాళ్ల శేఖర్ పద్మ దంపతులు, రంగ నర్సింలు లక్ష్మి దంపతులు పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. భక్తుల అధిక సంఖ్యలో పాల్గొనగా ఆలయ ప్రాంగణం శివనామ స్మరణతో భజన భక్తి గీతాలతో మార్మోగింది. శ్రీ స్వామివారికి మహన్యాస పూర్వక లఘు రుద్రాభిషేకం, వివిధ పలరసాలతో సప్తవర్ణాలతో అభిషేకాలు అన్నపూజ ఇతర విశేష పూజలు జరిగాయి. భక్తులచే అభిషేకాలు, తీర్థ ప్రసాద వితరణ ఆశీర్వచన కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో బల్ల దామోదర్, బిర్రు శ్రీనివాసులు, బుడమ సత్యనారాయణ, కూనూరు బిక్షపతి,నంగునూరు రాజు, పెద్ది సంతోషిని, ఉప్పల స్వప్న, మా శెట్టి శ్రీనివాసులు శోభారాణి,తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతా ప్రమాణాలు పాటించి ప్రమాదాలను అరికడదాం

**-రాచకొండ సి పి సుధీర్ బాబు**





**ప్రజా స్వేచ్ఛ జనవరి 29 ఘట్కేసర్ ప్రతినిధి**

మేడ్చల్ జిల్లా ఘట్ కేసర్ పిఎస్ పరిధి అంకుశాపూర్ లోని ఏస్ ఇంజనీరింగ్ కళాశాలలో రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ సారథ్యంలో రాచకొండ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రోడ్డు సేఫిటీ అవేర్నెస్ ప్రోగ్రాంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాచకొండ సిపి సుదీర్ బాబు..

**ఈ సందర్భంగా రాచకొండ సిపి సుదీర్ బాబు మాట్లాడుతూ...**

ప్రయాణం చేసేటపుడు భద్రతా ప్రమాణాలు పాటించకపోవడం వలన ప్రమాదాలు జరుగడం జరుగుతుంది.. అందులో యువత, విద్యార్థులు అధికంగా ఉంటున్నారు.విద్యార్థులకు, వాహన డ్రైవర్లలకు రోడ్డు సేఫిటీ అవగాహన కల్పించుటకు ప్రత్యేకంగా ఇలాంటి కార్యక్రమాలు వివిధ కళాశాలలో రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ సారథ్యంలో ఏర్పాటు చేయడం జరిగింది మన కుటుంబం గురించి ఆలోచిస్తూ రోడ్డు భద్రతా ప్రమాణాలు పాటించి, ప్రమాదాల బారిన పడకుండా ఉండాలని విద్యార్థులను, డ్రైవర్లను ఉద్దేశించి సిపి సుదీర్ బాబు మాట్లాడారు.. ఈ కార్యక్రమంలో ఏస్ కళాశాల విద్యార్థులతో పాటు, ఆటో డ్రైవర్లు,గతంలో నిర్లక్ష్యం వలన రోడ్డు ప్రమాదంలో మరణించిన కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# రాజపేటలో అమావాస్య అన్నప్రసాద కార్యక్రమం.

**-రఘునాథపురంలో అన్నదానం నిర్వహించిన ఇమ్మడి శ్రీనివాసులు.**





**ప్రజా స్వేచ్ఛ ప్రతినిధి రాజాపేట,జనవరి 29**

రాజపేట మండల కేంద్రంలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరం వద్ద బుధవారం అమావాస్య సందర్భంగా పెద్దల జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. రాజపేట మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. మొదటగా ఆలయంలో ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ఆర్యవైశ్యులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయం ముందు ప్రత్యేక టెంట్ వేసి అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టగా సుమారు 500 మంది అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమం నిర్వహణ పట్ల పలువురు ప్రత్యేకంగా అభినందించారు. రాజపేట మండలం రఘునాథపురం గ్రామంలో ఆర్యవైశ్య సంఘ భవనం వద్ద రఘునాథపురం పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షులు ఉప్పల సిద్ధి లింగం పర్యవేక్షణలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. యాదగిరిగుట్టకు చెందిన ఇమ్మడి శ్రీనివాసులు తన తల్లిదండ్రులు ఇమ్మడి గండెమ్మ చంద్రయ్య, భార్య లత ల జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రఘునాథపురం ఆర్యవైశ్య సంఘం ఇమ్మడి శ్రీనివాసులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు. రాజపేటలో జరిగిన కార్యక్రమంలో సింగారం గ్రామానికి చెందిన పెద్ది సిద్దయ్య స్వీటు దాతగా అందజేశారు. మార్త వెంకటేశం, పొద్దుటూరి మహేష్, మార్త జగదీశ్వర్, ఉప్పల శ్రీనివాసులు, పెద్ది సంతోష్ బెజుగం శ్రీనివాసులు పుల్లూరు శ్రీనివాసులు, నాల్ల శేఖర్, బెజగం చంద్రశేఖర్, పులిగిల్ల శ్రీనివాసులు,నంగునూరి రాజేశ్వర్,ఉమ్మడి శ్రీనివాసులు,ఇమ్మడి నర్సింలు,నంగునూరు రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 2న ఉచిత కంటి వైద్య శిబిరం



**ప్రజా స్వేచ్ఛ జనవరి 29 వలిగొండ ప్రతినిధి**

ఉచిత కంటి వైద్య శిబిరాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కుంభం ట్రస్ట్ చైర్మన్ కుంభం కీర్తిరెడ్డి కోరారు. బుధవారం మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాలలో కుంభం ట్రస్ట్ ఆధ్వర్యంలో జిల్లా అందత్వ నివారణ సంస్థ శంకర కంటి ఆసుపత్రి మరియు ఫినిక్స్ ఫౌండేషన్ నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరం జరగనుంది ఈ సందర్భంగా కీర్తిరెడ్డి మాట్లాడుతూ ఫిబ్రవరి 2 ఆదివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఉంటుందని ఉచిత వైద్య శిబిరానికి వెళ్లేవారు ముందుగా పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు.కంటి పరీక్షలు చేసి,శుక్లాలు ఉన్నవారికి ఉచితంగా ఆపరేషన్లు చేస్తారని అన్నారు. శంకర కంటి ఆసుపత్రి నానక్ రామ్ గూడకు బస్సులో ఇక్కడి నుంచి తీసుకెళ్లి ఆపరేషన్ అనంతరం తిరిగి బస్సులో ఇళ్లకు చేరుస్తారని తెలిపారు.ఫినిక్స్ ఫౌండేషన్ ఉచిత సేవలను పేద ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఆమెతో పాటు కాంగ్రెస్ పార్టీ మండల పట్టణ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి కంకల కిష్టయ్య గరిసే రవి తుమ్మల యుగేందర్ రెడ్డి బద్దం సంజీవరెడ్డి బోళ్ల శ్రీనివాస్ చిలుగూరి సత్తిరెడ్డి బత్తిని లింగయ్య ప్రధానోపాధ్యాయులు సుంకోజు భాస్కరాచారి కాసుల వెంకన్న కొండూరి సాయి కొండూరు భాస్కర్ తుమ్మల శ్రీనివాస్ బుర్ర నరసింహ యువజన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మైసోళ్ళ ప్రవీణ్ కుమార్ జిల్లా ఉపాధ్యక్షులు బత్తిని వరుణ్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శులు బత్తిని నాగేష్ కొంతం నవీన్ బుగ్గ ఉదయ్ మండల యూత్ ఉపాధ్యక్షులు మైపాల్ మత్స్యగిరి మనోజ్ మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి లోడే శ్రీకాంత్ తోట సాయి ఎండి సయ్యద్ అరుణ్ శివ దుర్గ సోమేశ్ విక్రమ్ బిక్షపతి నవీన్ నాగరాజు బాలు రవి, మచ్చగిరి లింగస్వామి నరేందర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# జర్నలిస్టులకు ఉచిత ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలి

**-తెలంగాణా జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్.షానూర్ డిమాండ్**



**ప్రజా స్వేచ్ఛఆత్మకూర్ ఎం మండలం ప్రతినిధి మేడి శ్రీనివాస్**

తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు ఉచిత ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పించాలని తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు బుధవారం ఆత్మకూరు మండల కేంద్రంలో టీజేయు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నిత్యం వార్త సేకరణలో భాగంగా వర్కింగ్ జర్నలిస్ట్ లు ప్రమాదాలకు మరియు అనారోగ్యబారిన పడుతున్నారని, రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని వర్కింగ్ జర్నలిస్టులకు కార్పొరేట్ హాస్పిటల్లో ఉచిత వైద్యం అందించాలని మరియు అనారోగ్యంతో లేదా ప్రమాదాల ద్వార మృతి చెందితే వారి కుటుంబానికి రూ.25 లక్షలు ఎక్స్‌గ్రెషియో ఇవ్వాలని, కుటుంబం లో ఒకరికి ప్రభుత్వం ఉద్యోగం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టి జె యు జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం మల్లేష్, ఆత్మకూరు మండల అధ్యక్షులు గడ్డం నాగరాజు, టీజేయు జిల్లా మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు దంతూరి సుమలత పాల్గొన్నారు.

# అసిస్టెంట్ డైరెక్టర్ ను పరామర్శించిన జర్నలిస్టు నాయకులు



**ప్రజా స్వేచ్ఛ జనవరి 29 మహబూబ్ నగర్ ప్రతినిధి**

నల్లగొండ అసిస్టెంట్ డైరెక్టర్ పౌర సంబంధాల శాఖ వెంకటేశ్వర్లు తండ్రి పరమపదించిన సందర్భంగా వారి స్వగృహమైన మహబూబ్ నగర్ లో పరామర్శించడం జరిగింది,ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ అసిస్టెంట్ డైరెక్టర్ పౌర సంబంధాల శాఖ శ్రీనివాస్,చిన్న పత్రికల సంఘం నాయకులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ అహ్మద్ అలీ ఉపాధ్యక్షులు సోమవరపు యాదయ్య ఉపాధ్యక్షులు కోటగిరి చంద్రశేఖర్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి కొమరాజు శ్రీనివాస్ నల్లగొండ జిల్లా అధ్యక్షులు మక్సుద్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# పశు వైద్య శిబిరాలు రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలి

**-జిల్లా టిడిపి అధ్యక్షులు,మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ జ్యోతుల నవీన్**





**ప్రజా స్వేచ్ఛ ప్రతినిధి కాకినాడ జిల్లా జగ్గంపేట జనవరి 29:**

ఉచిత పశు ఆరోగ్య వైద్య శిబిరాలను ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని మాజీ జిల్లా పరిషత్ చైర్మన్, కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ అన్నారు. జగ్గంపేట మండలం పశు వైద్య అధికారి డాక్టర్ వినోద్ కుమార్ ఆధ్వర్యంలో జగ్గంపేట మండలం మన్యం వారి పాలెం గ్రామంలో పశు ఆరోగ్య వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జ్యోతుల నవీన్, జిల్లా పశు వైద్య అధికారి డాక్టర్ సూర్య ప్రకాష్ రావు పాల్గొని పశు వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో పశువులు ఉన్న ప్రతి ఒక్క రైతు పశువులు ఆరోగ్యంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవడానికి ఈ వైద్య శిబిరాలు ఉపయోగపడతాయని పశువులకు ఆరోగ్యంగా ఉండేందుకు తగిన సూచనలు సలహాలు మందులు పశు వైద్యులు అందిస్తారని ప్రతి రైతు ఈ సదా అవకాశాన్ని వినియోగించుకుంటారని ఇందుకోసం పశువుల కు వైద్య శిబిరాలు ఏర్పాటు చేశామన్నారు. రైతులు పశు వుల పోషణకు అణువుగా ప్రభుత్వం గోశాల నిర్మాణం చేపట్టిందని పశు వైద్య శిబిరాలను గ్రామాల్లో ఉన్న ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మారిశెట్టి భద్రం, జీను మణిబాబు, దేవరపల్లి మూర్తి, అడబాల ఆంజనేయులు, పోట్రూరాముడు,బొడ్డు బుజ్జి, తదితరులు పాల్గొన్నారు.

## బిజినెస్

# తీరుమారని రూపాయి..

**-మరో 26 పైసలు పతనమైన దేశీయ కరెన్సీ**
**-డాలర్‌తో పోల్చితే 86.57 వద్ద మారకం విలువ**




రూపాయి మారకం విలువ మళ్లీ క్షీణించింది. మంగళవారం ట్రేడింగ్‌లో డాలర్‌తో పోల్చితే మరో 26 పైసలు పడిపోయి 86.57 వద్ద ముగిసింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాల భయం.. అంతర్జాతీయ మార్కెట్‌ను ఆవరించడంతో కరెన్సీ మార్కెట్‌పై ఆ ప్రభావం స్పష్టంగా కనిపించింది. మరోవైపు చమురు దిగుమతిదారుల నుంచి వస్తున్న డిమాండ్‌తో బలపడుతున్న డాలర్‌కుతోడు, భారతీయ మార్కెట్ నుంచి విదేశీ సంస్థాగత మదుపరుల (ఎఫ్ఐఐ) పెట్టుబడులు తరలిపోతుండటం కూడా మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీసిందని ఫారెక్స్ మార్కెట్ వర్గాలు ట్రేడింగ్ సరళిని విశ్లేషిస్తున్నాయి. ఈ ఒక్కరోజే ఎఫ్ఐఐలు రూ.4,920.69 కోట్ల పెట్టుబడుల్ని దేశీయ స్టాక్ మార్కెట్ల నుంచి వెనక్కి తీసుకున్నారు. సోమవారం కూడా రూపాయి మారకం విలువ 9 పైసలు దిగజారిన విషయం తెలిసిందే. ఇదే రోజు రూ.5,015. 46 కోట్ల ఎఫ్ఐఐ పెట్టుబడులు తరలిపోయాయి.

# వరుసగా రెండోరోజు లాభాల్లో ముగిసిన మార్కెట్లు...

**-76వేల ఎగువన ముగిసిన సెన్సెక్స్..!**



భారత స్టాక్ మార్కెట్లు వరుసగా రెండో సెషనల్‌లో లాభాల్లో ముగిశాయి. సెన్సెక్స్ 76వేలు, నిఫ్టీ 23వేల పాయింట్ల ఎగువ ముగిసింది. గ్లోబల్ మార్కెట్లలో మిశ్రమ ఫలితాల మధ్య లాభాల్లో మొదలైన మార్కెట్లు చివరి వరకు అదే జోరును కొనసాగించాయి. టీసీఎస్, ఇన్ఫోసిస్, జొమోటో షేర్లలో కొనుగోళ్ల మద్దతు కనిపించింది. ఫిబ్రవరి 1న కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌లో బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు. ఈ సారి బడ్జెట్‌లో పన్ను మినహాయింపులు ప్రకటించనున్నారని భావిస్తున్నారు. అలాగే, ఆర్‌బీఐ సైతం వడ్డీ రేట్లను తగ్గించనున్నదనే అంచనాల నేపథ్యంలో మార్కెట్లు లాభాల్లో కొనసాగాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే 76,138.24 పాయింట్ల వద్ద లాభాల్లో మొదలైన సెన్సెక్స్.. ఇంట్రాడేలో 75,975.80 పాయింట్ల కనిష్ఠానికి చేరుకుంది.గరిష్ఠంగా 76,599.73 పాయింట్లను తాకింది. చివరకు 631.5 పాయింట్ల లాభంతో 76,532.96 వద్ద ముగిసింది. నిఫ్టీ 205.85 పాయింట్లు పెరిగి 23,163.10 వద్ద స్థిరపడింది. దాదాపు 2,874 షేర్లు పురోగమించగా.. మరో 937 షేర్లు పతనమయ్యాయి. మీడియా, క్యాపిటల్ గూడ్స్, ఐటీ, మెటల్, రియల్టీ రెండు నుంచి మూడుశాతం.. ఆటో, బ్యాంక్, ఫార్మా, ఆయిల్, గ్యాస్ 0.5 నుంచి 1.5 శాతం మధ్య లాభపడ్డాయి. ఎఫ్ఎంసీజీ సూచీ 0.5 శాతం పతనమైంది. బీఎస్ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 2.5 శాతం, స్మాల్ క్యాప్ సూచీలు 3.2 శాతం పెరిగాయి. నిఫ్టీలో శ్రీరామ్ ఫైనాన్స్, భారత్ ఎలక్ట్రానిక్స్, విప్రో, టాటా మోటార్స్, ఎస్‌బీఐ లైఫ్ అత్యధికంగా లాభపడగా.. ఏషియన్ పెయింట్స్, మారుతీ సుజుకీ, బీపీసీఎల్, బ్రిటానియా ఇండస్ట్రీస్, ఐటీసీ నష్టపోయాయి.

# ఆల్‌టైమ్ హైకి బంగారం ధర

**-తులం రూ.83,750**



న్యూఢిల్లీ,

బంగారం ధరలు ఆల్‌టైమ్ హైని చేరాయి. బుధవారం ఒక్కరోజే దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ (99.9 స్వచ్ఛత) 10 గ్రాముల పుత్తడి విలువ రూ.910 ఎగిసి మునుపెన్నడూ లేనివిధంగా రూ.83,750గా నమోదైంది. జ్యుయెల్లర్స్, రిటైలర్ల నుంచి పెద్ద ఎత్తున కొనుగోళ్లు జరగడంతో బహిరంగ మార్కెట్‌లో తొలిసారి పసిడి రేట్లు ఈ స్థాయికి చేరాయని అఖిల భారత సరఫా అసోసియేషన్ తాజా ట్రేడింగ్ సరళిని విశ్లేషిస్తున్నది. నిజానికి వరుసగా 8 రోజులపాటు పుంజుకున్న గోల్డ్ రేట్లు.. రెండు రోజులుగా పడిపోయాయి. అయితే మళ్లీ పరుగులు పెట్టడంతో బులియన్ మార్కెట్‌లో సరికొత్త రికార్డు ధర పలికింది. కిలో వెండి ధర కూడా రూ.1,000 ఎగబాకి రూ.93,000లకు చేరింది.

హైదరాబాద్‌లో..

హైదరాబాద్ మార్కెట్‌లోనూ బంగారం ధరలు భారీగా పెరిగాయి. 24 క్యారెట్ తులం రూ.920 అందుకుని రూ.82,850గా ఉన్నది. 22 క్యారెట్ (99.5 స్వచ్ఛత) 10 గ్రాములు రూ.850 పెరిగి రూ.75,950ని తాకింది. ఇదిలావుంటే ఎంసీఎక్స్‌పై ఫ్యూచర్స్ ట్రేడింగ్‌లో ఫిబ్రవరి డెలివరీకిగాను గోల్డ్ కాంట్రాక్ట్ తులం రూ.80,517 పలికింది. మార్చి డెలివరీకి వెండి కిలో రూ.91,156గా నమోదైంది. అంతర్జాతీయ మార్కెట్ విషయానికొస్తే.. కోమెక్స్ గోల్డ్ ఫ్యూచర్స్‌లో ఔన్స్ 2,794.70 డాలర్లుగా ఉన్నది. వెండి 30.99 డాలర్లుగా నమోదైంది.

# ఐసీసీ ర్యాంకింగ్స్‌లో రెండో స్థానానికి తిలక్ వర్మ.. తొలిసారిగా టాప్-5కి వరుణ్ చక్రవర్తి







ఇంగ్లాండ్‌తో రాజ్‌కోట్ వేదికగా జరిగిన మూడో టీ20లో ఐదు వికెట్ల పడగొట్టిన భారత జట్టు లెగ్ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి ఐసీసీ టీ20 ఇంటర్నేషనల్ ర్యాంకింగ్స్‌లో టాప్-5కి చేరుకున్నాడు. ఏకంగా 25 స్థానాలు ఎగబాకి తొలిసారిగా ఐదో ప్లేస్‌కి చేరుకున్నాడు. అదే సమయంలో భారత స్టార్ బ్యాటర్ తిలక్ వర్మ రెండో స్థానానికి చేరుకున్నాడు. ఇంగ్లండ్ ఓపెనర్ ఫిల్ సాల్ట్‌ని అధిగమించాడు. టీ20 జట్టు కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ నాలుగో స్థానంలో కొనసాగుతున్నాడు.

**ఆ ఘనత సాధించిన మూడో భారత బౌలర్..**

ఇంగ్లాండ్‌తో జరిగిన మూడో టీ20 మ్యాచ్‌లో వరుణ్ చక్రవర్తి బంతితో అద్భుత ప్రదర్శన చేశాడు. అంతర్జాతీయ టీ20 కెరీర్‌లో రెండోసారి ఒక మ్యాచ్‌లో ఐదు వికెట్లు పడగొట్టిన బౌలర్‌గా ఘనత సాధించాడు. దాంతో టీ20ల్లో భారత్ తరఫున ఒకటి కంటే ఎక్కువసార్లు ఐదు లేదంటే అంతకన్నా ఎక్కువ వికెట్లు తీసిన మూడో బౌలర్‌గా నిలిచాడు. ఇంతకు ముందు భువనేశ్వర్ కుమార్, కుల్దీప్ యాదవ్ ఈ ఘనత సాధించారు. 2018లో దక్షిణాఫ్రికా, 2022లో ఆఫ్ఘనిస్థాన్‌తో జరిగిన టీ20ల్లో భువనేశ్వర్ ఐదు వికెట్లు తీశాడు. 2018లో ఇంగ్లాండ్, 2023లో దక్షిణాఫ్రికాపై కుల్దీప్ యాదవ్ వికెట్లు పడగొట్టాడు. వరుణ్ గతేడాది దక్షిణాఫ్రికాలో 17 పరుగులు ఇచ్చి ఐదు వికెట్ల కూల్చాడు.

**అగ్రస్థానానికి ఆదిల్ రషీద్**

ఇంగ్లాండ్ స్పిన్నర్ ఆదిల్ రషీద్ భారత్‌తో జరుగుతున్న సిరీస్‌లో బంతితో రాణించాడు. దాంతో ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్‌లో మరోసారి అగ్రస్థానానికి చేరుకున్నాడు. రషీద్ 2023లోనూ అగ్రస్థానానికి చేరుకోగా.. తాజాగా వెస్టిండిస్ బౌలర్ అకిల్ హుస్సేన్‌ని అధిగమించి అగ్రస్థానానికి చేరాడు. 718 రేటింగ్ పాయింట్ల రషీద్ ఖాతాలో ఉన్నాయి. అకిల్ హుస్సేన్ రెండో స్థానంలో ఉండగా.. శ్రీలంక ఆటగాడు వనిందు హసరంగ మూడో స్థానంలో ఉన్నాడు. టీమిండియా యువ బ్యాటర్ తిలక్ వర్మ ఫుల్ ఫామ్‌లో ఉన్నాడు. ఇప్పటి వరకు ఇంగ్లాండ్‌తో ఆడిన మూడు మ్యాచుల్లో 108 పరుగులు చేశాడు. ఇందులో ఓ హాఫ్ సెంచరీ ఉన్నది. దాంతో కెరియర్‌లో తొలిసారిగా ఐసీసీ ర్యాకింగ్స్‌లో రెండో స్థానానికి చేరుకున్నాడు. 832 పాయింట్లతో బ్యాటర్స్ ర్యాకింగ్‌లో రెండో స్థానానికి చేరాడు. ఇక ఆస్ట్రేలియా ఆటగాడు ట్రావిస్ హెడ్ 855 పాయింట్లతో నెంబర్ వన్‌గా కొనసాగుతున్నాడు.

**ఆల్ రౌండర్లలో పాండ్యా హవా..**

ఆల్‌రౌండర్ల ర్యాంకింగ్స్‌లో హార్దిక్ పాండ్యా జోరు కొనసాగుతున్నది. ప్రస్తుతం పాండ్యా నెంబర్ వన్‌గా కొనసాగుతున్నాడు. 255 పాయింట్లతో అగ్రస్థానాన్ని ఆక్రమించాడు. ఇంగ్లాండ్‌తో జరిగిన సిరీస్‌లో ఇప్పటి వరకు 50 పరుగులు చేయడంతో పాటు ఐదు వికెట్లు తీశాడు. అదే సమయంలో అక్షర్ పటేల్ టాప్-12లో కొనసాగుతున్నాడు. ఇప్పటి వరకు 17 పరుగులు చేసి ఐదు వికెట్లు తీశాడు.

# టెస్టుల్లో స్టీవ్ స్మిత్ 10,000 పరుగులు.. 15వ బ్యాటర్‌గా రికార్డు



అంతర్జాతీయ టెస్టు క్రికెట్‌లో ఆస్ట్రేలియా బ్యాటర్ స్టీవ్ స్మిత్ చరిత్ర సృష్టించాడు. టెస్టుల్లో పది వేల పరుగులు చేసిన బ్యాటర్‌గా నిలిచాడు. ఆ ఘనతను అందుకున్న 15వ బ్యాటర్ అయ్యాడు. దీంతో ఎలైట్ క్రికెటర్ల జాబితాలో చేరాడతను. ఇండియాతో ఇటీవల జరిగిన టెస్టు సిరీస్ సమయంలో.. స్మిత్ పది వేల పరుగుల మైలురాయికి ఒక్క పరుగు దూరంలో నిలిచాడు. అయితే ఇవాళ శ్రీలంకతో ప్రారంభమైన టెస్టులో ఆ మైలురాయి దాటేశాడు.టెస్టుల్లో పది వేల రన్స్ చేసిన బ్యాటర్లలో 15వ ప్లేయర్‌గా నిలిచాడతను. ఆస్ట్రేలియా తరఫున నాలుగవ బ్యాటర్ అయ్యాడు. గతంలో పది వేల రన్స్ చేసిన ఆసీస్ బ్యాటర్లలో రికీ పాంటింగ్(13,378), అలన్ బోర్డర్(11,174), స్టీవ్ వా(10,927) ఉన్నారు. టెస్టుల్లో లీడింగ్ రన్ స్కోరర్‌గా మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ ఉన్నాడు. అతను 15,921 రన్స్ చేశాడు.

## స్పోర్ట్స్

# భవిష్యత్‌లో త్రిష మరింత రాణించాలి.. ఎమ్మెల్సీ కవిత ఆకాంక్ష



మహిళల అండర్-19 టీ20 ప్రపంచ కప్ టోర్నీలో రికార్డు సెంచరీతో చరిత్ర సృష్టించిన తెలంగాణ బిడ్డ గొంగడి త్రిషకు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అభినందనలు తెలిపారు. ప్రపంచ స్థాయిలో త్రిష సత్తా చాటడం మనందరికీ గర్వకారణం. భవిష్యత్తులో త్రిష మరింత రాణించాలని ఆకాంక్షిస్తున్నట్లు కవిత పేర్కొన్నారు.గత కొంతకాలంగా నిలకడగా రాణిస్తూ అంతర్జాతీయ స్థాయిలో సత్తా చాటుతున్న తెలంగాణ అమ్మాయి గొంగడి త్రిష.. మలేషియాలో జరుగుతున్న అండర్-19 మహిళల ప్రపంచకప్‌లో సరికొత్త చరిత్ర సృష్టించింది. మంగళవారం స్కాట్లాండ్‌తో జరిగిన సూపర్ సిక్స్ పోరులో త్రిష (59 బంతుల్లో 110 నాటౌట్, 13 ఫోర్లు, 4 సిక్సర్లు) 53 బంతుల్లోనే శతకం బాది ఈ టోర్నీలో మొట్టమొదటి సెంచరీ చేసిన క్రికెటర్‌గా తన పేరును రికార్డుల పుస్తకాలలో సువర్ణాక్షరాలతో లిఖించుకుంది. త్రిషతో పాటు మరో ఓపెనర్ కమిలిని (42 బంతుల్లో 51, 9 ఫోర్లు) మెరవడంతో మొదట బ్యాటింగ్ చేసిన భారత్.. నిర్ణీత 20 ఓవర్లలో ఒక వికెట్ నష్టానికి 208 పరుగుల భారీ స్కోరు చేసిన సంగతి తెలిసిందే.




## సైఫ్ కొడుకు తో హీరోయిన్‌గా శ్రీలీల రోమాన్స్..?

బాలీవుడ్ అగ్ర నటుడు సైఫ్ అలీఖాన్ కొడుకు ఇబ్రహీం అలీఖాన్ బాలీవుడ్ ఎంట్రీకి రంగం సిద్ధం అయ్యింది. ఇబ్రహీం బాలీవుడ్ ఎంట్రీ ఇవ్వబోతున్నట్లు గత కొన్ని రోజులుగా వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ వార్తలపై క్లారిటీ ఇచ్చాడు అగ్ర దర్శకుడు, నిర్మాత కరణ్ జోహార్. సోషల్ మీడియా వేదికగా ఆయన పోస్ట్ పెడుతూ.. ఇబ్రహీంని బాలీవుడ్‌కి పరిచయం చేయబోతున్నాను అంటూ ప్రకటించాడు. ఈ సందర్భంగా ఇన్‌స్టాలో ఒక పోస్ట్ పెట్టాడు. 12 ఏండ్ల క్రితం ఇబ్రహీం అలీఖాన్ తల్లి అమృత (సైఫ్ అలీఖాన్ మొదటి భార్య)ని మొదటి సారి నేను కలిశాను. తనను డింగి అని పిలవడం నాకు అలవాటు. అమృత మా నాన్నతో కలిసి ధర్మ ప్రోడక్షన్స్‌లో 'దునియా' అనే సినిమా చేసింది. ఈ సినిమా తర్వాత మేమిద్దరం మంచి ఫ్రెండ్స్ అయ్యాం. తనతో కలిసి చైనీస్ డిన్నర్ చేయడం.. జేమ్స్ బాండ్ సినిమా చూడడం.. ఇప్పటికి మర్చిపోలేను. మేము కలిసిన సెకండ్ టైంలోనే నన్ను స్వంత మనిషిలా చూసుకుంది. సైఫ్‌ని నేను మొదటిసారి ఆనంద్ మహింద్రా ఆఫీస్‌లో కలిశాను. ఆ తర్వాత ఈ ఫ్యామిలీతో మంచి రిలేషన్ ఏర్పడింది. సినిమా అనేది వీరి రక్తంలోనే ఉంది. త్వరలోనే మీ ముందుకు ఇబ్రహీం అలీఖాన్‌ని పరిచయం చేయబోతున్నాను. అప్పటివరకు వెయిట్ చేయండి అంటూ కరణ్ జోహార్ రాసుకోచ్చాడు. నటి శ్రీలీలతో కలిసి ఇబ్రహీం అలీఖాన్ రెస్టారెంట్‌లో నుంచి బయటికి వచ్చిన ఫొటోలు ఇటీవలే వైరల్ అయిన విషయం తెలిసిందే. తాజాగా ఇబ్రహీం డెబ్యూ మూవీలో హీరోయిన్‌గా శ్రీలీల నటించబోతున్నట్లు తెలుస్తుంది. కాగా దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.



## తండేల్ అంచనాలకు చేరుకుంటుందా..?

సాయి పల్లవి కుర్రకారులో ఈ పేరుకు ఉన్న క్రేజ్, పాపులారిటీ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. శేఖర్ కమ్ముల దర్శకత్వంలో తెరకెక్కిన 'ఫిదా' చిత్రంతో నాయికగా పరిచయమైన ఈ అందాల తార తొలిచిత్రంతోనే యువ ప్రేక్షకులను ఆకట్టుకుంది. భానుమతి ఒక్కటే పీస్, హైబ్రీడ్ పిల్ల అంటూ తొలిచిత్రంలో సందడి చేసిన సాయి పల్లవి.. మొదటి సినిమాతోనే వచ్చిన క్రేజ్‌ను ఎప్పుడూ క్యాష్ చేసుకోవాలనుకోలేదు. సినిమాల విషయంలో చాలా సెలెక్టివ్‌గా తన మనసుకు నచ్చిన కథలనే చేసుకుంటూ వెళుతుంది. అందుకే ఈ కథానాయికకు తెలుగు నాట కూడా ఇంత క్రేజ్, నానితో నటించిన ఏమ్‌సీఏ, ఇటీవల వచ్చిన 'అమరన్' చిత్ర విజయాల్లో సాయి పల్లవి మ్యాజిక్ వర్కవుట్ అయ్యిందనే చెప్పాలి. ముఖ్యంగా 'అమరన్' చిత్రానికి ఎటువంటి పబ్లిసిటి లేకపోయినా, కేవలం సాయి పల్లవి క్రేజ్‌తోనే ఆ చిత్రం తమిళంలో కంటే తెలుగులోనే ఎక్కువ వసూళ్లను సాధించింది. ఇక తాజాగా ఈ క్రేజీ నాయిక నటిస్తున్న చిత్రం 'తండేల్'. నాగచైతన్య కథానాయకుడిగా నటిస్తున్న ఈ చిత్రానికి చందు మొండేటి దర్శకుడు. గీతా ఆర్ట్స్ పతాకంపై అల్లు అరవింద్ సమర్పణలో బన్నీవాస్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఫిబ్రవరి 7న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రానికి ఈ రోజు బజ్ రావడానికి సాయి పల్లవి కూడా ఓ ముఖ్య కారణం. తెలుగులో ఆమెకున్న క్రేజ్ ఖచ్చితంగా ఈ చిత్రం మంచి ప్రారంభ వసూళ్లు సాధించడానికి ఉపయోగపడుతుంది. ఇందులో ఎటువంటి సందేహం లేదు. మంగళవారం విడుదలైన ఈ చిత్రం ట్రైలర్‌లో నాగచైతన్య, సాయి పల్లవి మధ్య కెమిస్ట్రీ కూడా చూడ ముచ్చటగా ఉంది. ట్రైలర్ కూడా ఆసక్తికరంగా ఉంది. ఇక సాయి పల్లవి మ్యాజిక్ ఈ చిత్రానికి ఎలాగు ఉంది. కాబట్టి తప్పకుండా ఈ చిత్రం మంచి ప్రారంభ వసూళ్లు సాధిస్తుందని, సాయి పల్లవి ఛరిష్మా, మ్యాజిక్ ఈ చిత్రానికి ప్లస్ అవుతుందని ట్రేడ్ విశ్లేషకులు భావిస్తున్నారు.



## వయస్సు సమస్యే కాదు

### -ప్రగ్యా జైస్వాల్

మిర్చి లాంటి కుర్రాడు సినిమాతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరైంది జబల్ పూర్ సుందరి ప్రగ్యా జైస్వాల్. ఆ తర్వాత వరుణ్ తేజ్‌తో నటించిన కంచె సినిమాతో నటిగా మంచి గుర్తింపు తెచ్చుకుంది. నందమూరి బాలకృష్ణ టైటిల్ రోల్‌లో నటించిన లెజెండ్ సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. ఇటీవలే మరోసారి బాలకృష్ణతో కలిసి డాకుమహారాజ్‌లో మెరిసింది ప్రగ్యా జైస్వాల్. సంక్రాంతి కానుకగా విడుదలైన ఈ చిత్రం మంచి టాక్ తెచ్చుకుంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో సీనియర్ హీరో బాలకృష్ణతో బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేయడం, నటీనటుల మధ్య ఏజ్ గ్యాప్ గురించి ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేసింది ప్రగ్యా జైస్వాల్. ఆయన ఒక లెజెండ్, బాలకృష్ణ పేరు చెప్పగానే నాకు పాజిటివిటీ అనే పదం గుర్తొస్తుంది. ఆయన దగ్గర నుంచి నేర్చుకోవాల్సిన విషయాలు చాలా ఉన్నాయి. బాలకృష్ణ అందరినీ ఒకేలా గౌరవిస్తారు.. చాలా మంచి మనిషి. పాత్రకు తగ్గట్టుగా యాక్టర్లను సెలెక్ట్ చేస్తారు తప్ప వారి వయస్సును చూసి సినిమా అవకాశాలివ్వరంది. నా పాత్రకు వందశాతం న్యాయం చేశానా..? లేదా అనేదే ఆలోచిస్తాను. నా దృష్టిలో వయస్సు అనేది అసలు సమస్యే కాదు. అఖండలో మా ఇద్దరినీ స్క్రీన్‌పై చూసి షాకయ్యానంటూ చెప్పుకొచ్చింది. డాకు మహారాజ్ థియేటర్లలో విడుదలైనప్పటి నుంచి అంతా నన్ను డాకు మహారాణి అని పిలుస్తున్నారు. ఆ పాత్రకు ప్రేక్షకులు అంతలా కనెక్ట్ అయ్యారు. ఒక నటిగా ఇది నాకెంతో సంతృప్తినిచ్చే విషయమంది ప్రగ్యా జైస్వాల్. ఈ భామ బాలకృష్ణతో మరోసారి అఖండ 2 సినిమాలో కూడా నటిస్తోంది.



## 15 ఏళ్ల తరువాత పిలుపు వచ్చింది

15 ఏళ్లలో తొలిసారి నాకు ఎంతో ఇష్టమైన దర్శకుడి సినిమా వేడుకకు ఆహ్వానం వచ్చిందని అన్నారు హీరోయిన్ తాప్సీ. తాజాగా ఆమె 'బ్యాడ్‌గర్ల్' అనే చిత్ర టీజర్ లాంచ్ వేడుకలో పాల్గొన్నారు. ఈ వేడుక చెన్నైలో జరిగింది. మరి తాప్సీ చెబుతున్న ఆ ఇష్టమైన దర్శకుడు ఎవరు? ఏంటా కథ? అనే విషయంలోకి వస్తే.. బాలీవుడ్ దర్శక నటుడు అనురాగ్ కశ్యప్, కోలీవుడ్ దర్శకుడు వెట్రిమారన్ సంయుక్తంగా నిర్మించిన చిత్రం 'బ్యాడ్‌గర్ల్'. తాజాగా ఈ సినిమా టీజర్‌ను చెన్నై నగరంలో జరిగిన వేడుకలో విడుదల చేశారు. గ్రాస్‌రూట్ ఫిల్మ్ కంపెనీ పతాకంపై తెరకెక్కిన ఈ మూవీకి బాలీవుడ్ సంగీత దర్శకుడు అమిత్ త్రివేది స్వరాలు సమకూర్చారు. ఈయన తమిళ చిత్రానికి సంగీతం అందించడం ఇదే తొలిసారి. దర్శకుడు వెట్రిమారన్ వద్ద 'వడ చెన్నై', 'విచారణై' వంటి సినిమాలకు అసిస్టెంట్‌గా పనిచేసిన వర్షా భరత్ ఈ సినిమా ద్వారా దర్శకురాలిగా పరిచయమవుతున్నారు. 'కమింగ్ ఆఫ్ ఏజ్ ఫ్యామిలీ డ్రామా'గా రూపొందిన ఈ మూవీలో ప్రధాన పాత్రను అంజలి శివరామన్ పోషించగా.. శాంతిప్రియ, హృద్ హారూన్, టీజే అరుణాచలం, శరణ్య రవిచంద్రన్ తదితరులు ఇతర పాత్రలలో నటించారు. ప్రస్తుతం ఈ సినిమా తుదిదశ చిత్రీకరణ జరుపుకుంటోంది.

Printed published and woned by Tarigolpula Lakshmi, mahender ,printers karshak Art Printers, Hyderabad and published by office 2-6-376, Jaipuri colony,Nogole village,Uppal mandal, district Ranga Reddy,Post GSI,500068-Telangana RNI NO.APTEL/2012/46853 . Email ID : Prajaswecha@gmail.com, website, www.Prajaswecha.com cell 9381910611, 79892 89492